# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01/2009-2011**
Valid upto 12/2011
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**
To :

**Head office:**
**Editor & Publisher :**
**Bro. Isaac E. Kusuma**
**MALIKIPURAM - 533 253**
**E.G. Dist. (A.P.) India.**

**Branch office:**
**AOTLE-INDIA,**
**P.B.No-28, Jeedimetla P.O.,**
**Hyderabad - 500 055**

**Website: www.aotle-india.org**
**E-mail : satyamunakaiporatam@gmail.com**

**VOLUME : 13 AV-ELUL 5772 (AUGUST 2011) PAGES:4 ISSUE 158**

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

## అపోస్తలుడైన సౌలు VS దేశసంచారులు, మాంత్రికులునైన యూదులు, స్కెవయను కుమారులు

బ్రదర్ ఇజక్ ఇ. కుసుమ

**మరియు ఎలోహీం సౌలు చేత విశేషమైన అద్భుతములు చేయించెను. అతని శరీరమునకు తగిలిన చేతిగుడ్డలైనను, నడికట్లయినను రోగులయొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను. దయ్యములు కూడా వదలిపోయెను. అప్పుడు దేశ సంచారులును మాంత్రికులైన కొందరు యూదులు-సౌలు ప్రకటించు యషువ తోడు మిమ్మును ఉచ్చాటన చేయుచున్నానను మాటచెప్పి దయ్యములు పట్టినవారి మీద సర్వాధికారియైన యషువ నామమున ఉచ్చరించుటకు పూనుకొనిరి. యూదుడైన స్కెవయను ఒక ప్రధానయాజకుని కుమారులు ఏడుగురు అలాగు చేయుచుండిరి. ........అ॥కార్య 19:12-14**

- పదిరోజులు ఒక పోలీస్ ఆఫీసర్ కూడా తిరిగితే, పదకొండవ రోజున మనం పోలీస్ ఆఫీసర్ అయ్యిపోతామా? అవ్వము, అవ్వలేము.
- ఇరవై రోజులు ఒక ఇంజనీర్ కూడా తిరిగితే, ఇరవై ఒకటవరోజున మనం ఇంజనీర్ అయ్యిపోతామా? అవ్వము, అవ్వలేము.
- డెబ్బయి రోజులు ఒక డాక్టర్ కూడా తిరిగితే, డబ్బయి ఒకటవ రోజున మనం డాక్టర్ అయ్యిపోతామా? అవ్వము, అవ్వలేము
- ఒక వందరోజులు జిల్లా కలెక్టర్ కూడా తిరిగితే నూట ఒకటవ రోజు మనం జిల్లా కలెక్టర్ అయ్యిపోతామా? అవ్వము, అవ్వలేము.

కాని మూడు రోజులు ఒక పాస్టర్ కూడా తిరిగితే నాల్గవ రోజు పాస్టర్ అయ్యిపోవచ్చు. పాస్టర్ పోస్ట్ అంటే చాలా ఈజీపోస్ట్ అని చాలామంది అభిప్రాయం. పాస్టరంటే ఏముంది నాలుగు పాటలు పాడటం, ఆరు వాక్యాలు వల్లించడం; ఒక పావుగంట ప్రార్థన చేసే అనుభవం వస్తే చాలు పాస్టర్ అయ్యిపోయినట్లే. సాతాను సంస్థలు చదువు, సంస్కారం లేనివాళ్ళను, ఎందుకూ పనికిరాని చెత్తగాళ్ళను పాస్టర్లుగా ట్రయినింగులు యిచ్చి ఊళ్ళమీదకి వదిలేస్తున్నారు. ఏదో కొంచెం ట్రయినింగ్ అవ్వడం లేదా ఏదో ఒక పాస్టర్ దగ్గర కొంచెం నేర్చు కోవడం, ఆ తర్వాత వాళ్ళని అనుకరించడం చేస్తున్నారు. అనుకరించడమే కదా! అంటే మిమిక్రీ చేయడం లాంటిదే కదా! అని భ్రమపడుతున్నారు. అలా అనుకునే పరమతండ్రి ద్వారా పిలువబడి, ఎన్నో యిబ్బందులు, శ్రమలు ఎదుర్కొంటూ సువార్త చేస్తున్న మెస్సీయ శిష్యుడైన సౌలుగారిని అనుకరించ ప్రయత్నించారు దేశసంచారులు, మాంత్రికులు, స్కెవయను కుమారులు. నేడు ఇలాంటి వాళ్ళు చాలా ఎక్కువమంది ఉన్నారు. దయ్యం వీళ్ళని లొంగదీయడం లేదుగాని చాలా చక్కగా దయ్యపు విశ్వాసుల కొరకు వాడుకుంటుంది. దయ్యపు విశ్వాసులకు ఇలాంటి నకిలీగాళ్ళు యాజకులు. ఈ అనుకరణ యిప్పటినుండి కాదు ఏదేను తోటనుండి వస్తూనే ఉంది. పరమతండ్రియైన యావె బోధ చేస్తే, సాతాను కూడా బోధ చేసాడు. పరమతండ్రియైన యావెకు సేవకులు ఉన్నట్లే, సాతానుకి సేవకులు ఉన్నారు. పరమతండ్రియైన యావెకు సమాజము ఉంటే, సాతానుకీ దాని ప్రక్కనే ఉంటుంది వేరొక సమాజము. దానినే కౌజుపిట్ట సంఘము (యిర్మీయా 17:11) అని అంటారు. ఈ కౌజుపిట్ట సంఘాలు సాతానుయొక్క దళారీలు నడిపిస్తూ ఉంటారు. ఈ దళారీలు యాజకుల్లా నటిస్తూ నిజమైన యాజకులు చేసినట్లు వీరూ అనుకరిస్తూ ఉంటారు. ఈ దేశసంచారులు, మాంత్రికులు, స్కెవయను కుమారులు (అ॥కార్య 19:13,14) రిహార్సల్స్ వేస్తూ కౌజుపిట్ట సంఘాలను నడిపిస్తూ ఉంటారు. వీళ్ళు అనుకరించడంలో/ మిమిక్రీ చేయడంలో గొప్పనటనాపరులు. చూడండి: **"అప్పుడు దేశసంచారులును మాంత్రికులునైన కొందరు యూదులు-సౌలు ప్రకటించు యషువ తోడు మిమ్మును ఉచ్చాటన చేయుచున్నానను మాట చెప్పి, దయ్యములు పట్టిన వారి మీద సర్వాధికారియైన యషువ నామమును ఉచ్చరించుటకు పూనుకొనిరి."** (అనుకరించడవే గదా!)

దేశసంచారులు, మాంత్రికులు, ప్రధానయాజకుని కుమారులైన వీరు యూదులు. అన్యులు కాదండి. ఆదివారం వాళ్ళు అసలే కాదండి. వీళ్ళు సబ్బాతీయులే. యూదులు అంటే ధర్మశాస్త్రం చాలా బాగా ఎరిగిన వారు, సున్నతి కూడా పొందే ఉంటారు. హృదయపూర్వకమైన భక్తిలేదు గాని ఒక భక్తిపరుడ్ని చూసి (సౌలును చూసి) వీళ్ళు భక్తి నటిస్తున్నారు. సౌలు ఏమిచేస్తున్నాడో, దానిని వీళ్ళు చెయ్యలేకపోతున్నారు గాని అలా యాక్టింగ్/నటన చేస్తున్నారు. వాస్తవానికి సౌలులాంటి వారు వీరు కాదు. సౌలులాంటి పిలుపు, అభిషేకము, ఆత్మప్రేరేపణ వీరికి లేదుగాని సౌలులా చెయ్యాలని ఉబలాటపడుతున్నారు. వీళ్ళని దయ్యమే కనిపెట్టేసింది (అ॥కార్య 19:15,16) విశ్వాసులైన మీరు కనిపెట్టలేకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. యషువ మెస్సీయ శిష్యుడైన సౌలును పరమతండ్రి ఎన్నుకున్నాడు. తనకి ఒక ప్రత్యేకమైన పనిని యిచ్చాడు. సౌలు మీద చేతులుంచుమని పరమతండ్రి అననీయను పంపించాడు. అ॥కార్య 9:10-16., పరిశుద్ధుల సమాజము ద్వారా పెద్దలు చేతులుంచుట ద్వారా ఈయన సువార్తకు పంపబడ్డాడు (అ॥కార్య 13:1-3).

లేఖనాలలో ఎక్కడైనా పరమతండ్రి ద్వారా ఎన్నుకోబడిన వాడిని లేక ఎన్నుకోబడిన వానికోసం ఇతరులకు చెప్పి అభిషేకించి ప్రత్యేకించి పంపించినట్లు ఉంది గాని, "నేను చాలాకాలం నుండి ప్రార్థన చేసుకుంటున్నానండి.. వాస్తవంగా నాకు సువార్త చెయ్యాలని లేదండి, నేను ఏదో దేశం వెళ్ళిపోదామనుకున్నానండి. నేను ప్రార్థన చేసుకుంటుంటే దేవుడు నాతో మాట్లాడాడండి. మీ దగ్గరకు వచ్చి అభిషేకం తీసుకోమన్నాడండి. ఎందుకంటేండి నేను ఆల్‌రడీ ఒక సమాజంలో విశ్వాసిగా ఉంటూ, చాలా మంచి రాజకీయం చేసి సంఘాన్ని విడగొట్టేసానండి. దానికి నేనే పాస్టర్‌ని అవ్వాలండి. అందుకొరకే అనేకమైన స్కీములు పన్ని ప్రీప్లాన్‌తో మీవద్దకు వచ్చాను. అందులో నాకన్నా వాక్యం తెలిసిన వారెవ్వరూ లేరండి. చాలామంది నాకు మద్దత్తునిస్తున్నారండి. వాళ్ళందరూ నన్నే యాజకుడిగా ఉండమని కోరుకుంటున్నారండి. గనుక మీరు కూడా నన్ను అభిషేకించేస్తే ఒక పని అయ్యిపోతాదండి. నేను ఒక కౌజుపిట్ట సంఘానికి కొహెన్‌ని (యాజకుడ్ని) అయ్యిపోతానండి. అందుకేనండి ఇంత దూరం వచ్చాను మిమ్మల్ని దేవుడు నాకు చూపించాడండి." అని అన్నాడట ఒకడు. ఇది వాక్యానికి ఎంత వ్యతిరేకమో చూడండి. చాలా మంచిది నాయన, రా బాబు నిన్ను అభిషేకం చేస్తాను అన్నాడట ఆయన. "అన్నీ నేను తెచ్చుకున్నానండి. ఇదిగోండి ఇశ్రాయేల్ దేశంనుండి రప్పించుకున్న ఆయిల్, ఇదిగోండి ఇశ్రాయేల్ దేశం నుండి రప్పించుకున్న ప్రార్థన శాలువ. అంతా ప్రిపేర్ అయ్యే వచ్చానండి, నాదంతా సూపర్ ప్లాన్‌అండి. అన్ని ఎంతో దూరంగా ఆలోచించి చేస్తూ ఉంటానండి. మీరు తొందరగా నన్ను అభిషేకం చేసేస్తే ఆడేస్తానండి గొప్ప ఆట" అని అన్నాడట. చూడండి సాతాను నటన, సాతాను సేవకుల వినయ-విధేయతలు.

పరమతండ్రి ఎప్పుడూ తన వాక్యానికి వ్యతిరేకంగా ఎవరినీ అభిషేకించడు, అభిషేకించనివ్వడు. అభిషేకం పొందేవాడు వచ్చి నన్ను అభిషేకించండి అని అడగడం వాక్య విరుద్ధం. ఒక వ్యక్తిని పరమతండ్రి పిలిస్తే, లేక ఎన్నుకుంటే తన సేవకునికి ముందుగా చెప్తాడు. అతనే వెళ్ళి పిలువబడిన వ్యక్తిని అభిషేకిస్తాడు. అది బైబిల్ రూల్.

పాతనిబంధనలో ఇశ్రాయేలీయుల 12 గోత్రాలలో లేవీయులనే యాజకులుగా ఎన్నుకున్నాడు. వారిని మాత్రమే తన సేవకు అభిషేకించాడు. మిగతా ఏ గోత్రపు వారిని తండ్రి తన సేవకు అభిషేకించలేదు. పైగా యాజకత్వం కోరిన వారిని లేవీయులుచేయవలసిన పనులు ఇంకొకరు చేయడానికి సాహసించి ముందుకు వస్తే వారిని మొత్తి, చంపిన సంఘటనలు కలవు. ఆఖరికి రాజులను సహితం కుష్ఠుతో మొత్తాడు. యాజకత్వం అనేది ఒక ప్రత్యేకమైన పిలుపుతో కూడినది. ఆలయపనులు కూడా ప్రత్యేకమైన వ్యక్తులు మాత్రమే చెయ్యాలి. ప్రతీ పనికిమాలినవాడు దానికి పనికిరాడు. దానికొరకు ఒక వయస్సు, పరమతండ్రి నిర్ణయించాడు. (సంఖ్యా 4:3, 23,30,34,39,43,47) మెస్సీయ ఎప్పుడు వచ్చాడో, బాప్తీస్మమిచ్చు యోహాను ఎప్పుడు వచ్చాడో చూడండి (లూకా 3:23) యావె సేవకునిగా పిలిచినా, లేక రాజుగా నిర్ణయించినా ముందుగా తన సేవకునికి తెలియపర్చి పరమతండ్రి అభిషేకించాడు.

పరమతండ్రియైన యావె దావీదును రాజుగా కోరుకొని సమూయేలుతో చెప్పాడు దావీదును అభిషేకించమని.. 1సమూ 13:14, 16:1-13. అప్పుడు సమూయేలు వెళ్ళి దావీదును అభిషేకించాడు. అంతేగాని దావీదు సమూయేలు దగ్గరకు వచ్చి ఇదిగో నూనె, ఇవిగో వస్త్రాలు నన్ను అభిషేకం చెయ్యి అని అడగలేదు.

ప్రవక్తయైన ఏలియాకు మారుగా ప్రవక్త అవ్వడానికి ఎలీషాను అభిషేకించమన్నాడు. 1రాజులు 19:16 అంతేగాని ఎలీషా వచ్చి నన్ను అభిషేకించెయ్యి, నేను సేవ చెయ్యాలనుకుంటున్నాను అని ఏలియాను అడగలేదు.

అదేరీతిగా క్రొత్తనిబంధనలో కూడా యషువ మెస్సీయ 12మంది శిష్యులను ఏర్పరచుకొని వారిని మాత్రమే అభిషేకించి ప్రపంచానికి పంపించాడు. ప్రతీ పనికిమాలిన వాడ్ని సేవ చేయమని పంపలేదు. యూదా స్థానంలో ఇద్దరు నిలబడితే: పర్వాలేదు మీరిద్దరు సేవ చేసేయ్యండి అనలేదు గాని చీట్లు వేసి ఒక వ్యక్తిని మాత్రమే ఎంపిక చేసారు. అ॥కార్య 1:25,26

అపోస్తలుడైన సౌలును ఎన్నుకున్నప్పుడు అననీయ ద్వారా + అపోస్తలుల ద్వారా అభిషేకించి తన సేవకు పంపించాడు (అ॥కార్య 9:10-18, 13:1-3) అంతే గాని అపోస్తలుడైన సౌలు వెళ్ళి అపోస్తలులను అభిషేకించమని అడగలేదు. గనుక అభిషేకించువాడు, అభిషేకించబడువాడు పరమతండ్రి చిత్తము నెరిగి యుండాలి. అది మాత్రమే నిజమైనది అవుతుంది. అలా కాకుండా దొడ్డిదారిలో (యోహాను 10:1, 6,10) కూడా అభిషేకించబడతారు. వాళ్ళు త్వరలోనే నాశనం అయ్యిపోతారు.

- సౌలు రాజు అభిషేకించబడ్డాడు. దానిని త్వరలోనే పోగొట్టుకున్నాడు
- అదోనియ రాజుగా అభిషేకించబడ్డాడు. అతను కూడా త్వరలోనే దాన్ని వదులుకోవలసివచ్చింది.

ఎందుకంటే సాతాను కూడా అభిషేకించబడిన కెరూబు గనుక, వాడు కూడా తన సేవకులను తన సేవకు అభిషేకించుకుంటూ ఉంటాడు. కౌజు పిట్ట సంఘాలకు కూడా అభిషిక్తులైన సేవకులు కావాలి గదా! సాతాను పరిచారకులు పరమతండ్రి పరిచారకుల్లా వేషం వేస్తుంటారు. పరమతండ్రి పరిచారకుల మాటలు మాత్రం వారు వినరు. 3యోహాను 9-10. వీళ్ళు ఎంతసేపు సంఘాలలో రాజకీయాలు చేస్తూ, పదవులకోసం, ప్రధానత్వం కోసం, డబ్బు కోసం కొట్టుకుని చస్తూ ఉంటారు. వీళ్ళు పరమతండ్రి సేవకుల మాటలు కూడా అంగీకరించరు, పరమతండ్రి సేవకుల విషయంలో చెడ్డమాటలను పలుకుతూ ఎవరి భయమూ లేకుండా జీవిస్తారు. సంఘాలలో వీరవిహారం చేస్తూ చెడు చెప్పుకుంటూ తిరుగుతారు. వీళ్ళకి ప్రధానత్వం కావాలి. అందరూ వాళ్ళ చేతులలో ఉండాలని ఆశపడతారు. అందు నిమిత్తం వారు ఎవరినైనా ఎదిరించేస్తారు. అది సాతాను ఆత్మ. సాతాను ఆత్మతో నింపబడినవారు నిజమైనవారైనట్టుగా అనుకరణ చేస్తూ ఉంటారు. వాస్తవానికి వారి అంతరంగంలో నిజం ఉండదు.

గారడీ సీమోనును చూడండి. వాడు గారడీ విద్యతో ప్రజలను విభ్రాంతిపరుస్తూ ఏదో గొప్పవాడిగా జీవితం గడుపుతున్నాడు. సువార్తికుడైన ఫిలిప్పు ద్వారా సత్యమైన మార్గంలోకి వచ్చాడు. అయినా వాడి గారడీ బుద్ధిపోలేదు (అ॥కార్య 8:9-24). అపోస్తలులను అనుకరించేద్దామనుకుని, అపోస్తలుల అధికారం కావాలని కోరుకున్నాడు. యషువ మెస్సీయను నమ్మి, యషువ మెస్సీయ నామములో రక్షణ, బాప్తీస్మం పొందినవాడే, అయినా వాడి గారడీ బుద్ధి మారలేదు. వెనుక బండబూతులు తిడుతూ ఉంటారు. కనిపిస్తే మాత్రం "షలోం బ్రదర్" అని అంటుంటారు. విషం కక్కే పాముకి పొదుగు పాలు పోసినా దాని నైజం అది ఎలా మార్చుకోలేదో, కొంతమంది మనుష్యులు అలాగే ఉంటారు. మార్పు ఉండదు. ఎంత పెద్ద చదువులు చదివినా, ఎంత ఉన్నతమైన స్థితిలో ఉన్ననూ వారి జాతిలక్షణాలు పోవు (యిర్మీయా 13:23,24). అపోస్తలుల అధికారాన్ని కాపీకొడతామనుకున్నాడు. సాతాను బోధకులంతా పరమతండ్రి బిడ్డలను కాపీ కొడుతూ ఉంటారు యిర్మీయా 23:30. పాటలు కాపీ, ప్రసంగాలు కాపీ, మాటలు కాపీ, రిఫరెన్సులు కాపీ, అనుకరించే క్రమం కాపీ, వీళ్ళ బ్రతుకే ఒక పెద్ద కాపీ బ్రతుకు. అన్నీ కాపీ చేసే బ్రతుకుతూ ఉంటారు. వాళ్ళకంటూ ఒక స్వంత పద్ధతి ఉండదు.

ఎక్కడైనా ఒకే విశ్వాసానికి చెందిన రెండు సంఘాలు ఉన్నాయంటే అందులో ఒకటి కౌజుపిట్ట సంఘం (యిర్మీయా 17:11). అది సాతానుది. సాతాను సేవకులు సంఘాలలో గొడవలు వచ్చినప్పుడే బెసోరా (సువార్త) వర్కర్స్‌గా పుట్టుకొస్తారు. అంతకు ముందు వాక్యప్రకారంగా రారు. అయితే పరమతండ్రి సేవకులు యవ్వనకాలం నుండి వాక్యప్రకారంగా ఉంటారు. ఇది బండ గుర్తు. సాతాను పరమతండ్రి సమాజములోనుండి చెడ్డవారిని బయటకు సంఘంగా తీసుకుని వస్తాడు.

మోషే నడిపిస్తున్న సమాజంలోనుండే బంగారు దూడను(యావె) చేసుకొని బయటకు వచ్చారు. వాళ్ళు వెంబడిస్తున్న బంగారుదూడనే అయినా దానినే వారు యావె అని అంటున్నారు. (యావె, యషువ మెస్సీయ అని పరిశుద్ధ నామములు ఉచ్ఛరించినంత మాత్రాన వారు పరమతండ్రి బిడ్డలు కారు) ఈ బంగారు దూడ ఎక్కడ ఎలా ఎవరి ద్వారా తయారయ్యిందో వాక్యమెరిగిన మనకు తెలుసు. అయినా ఐగుప్తు దేశం నుండి మనలను నడిపించుచున్న యావె ఈ బంగారు దూడే అన్నారు. నిర్గమ 32: 1-35, వీళ్ళంతా చెడిపోయినవారని పరమతండ్రియైన యావె అంటున్నాడు 32:7, త్రోవ నుండి తొలగిపోయిన వారు లోబడనొల్లని జనాంగము అని యావె వాళ్ళగూర్చి చెప్పాడు.

మోషే నడిపిస్తున్న జనాంగంలోనుండే కోరహు-దాతాను-అబీరాములు యాజకత్వం చేయడానికి వచ్చారు. మోషే మీద అహరోనుమీద తిరగబడ్డారు (అ॥కార్య 16:1-33) వీళ్ళందరూ ముందు మోషే నడిపించుచున్న సమాజ సభ్యులు కారా?

యరోబాము కట్టిన దేవాలయములు ఎక్కడనుండి వచ్చాయి? ఇశ్రాయేలీయులలోనుండి కావా? ఇశ్రాయేలు ఎలోహీంకి వ్యతిరేకంగా కట్టినవి కావా? (1రాజులు 12:26-33) నిజమైన యావె మందిరానికి వ్యతిరేకంగా సాతాను కట్టినవి అవి కావా? దూడలను, దూడ యాజకులను "యావె" అని వాడు చెప్పడం లేదా? (1రాజులు 12:29) (1రాజులు 13:33,34)

అబద్ధికులు బయలుదేరి "యావె" నామమున ప్రకటనలు చెయ్యలేదా? నిజమైన వారికి వ్యతిరేకంగా వారు తిరగబడలేదా? ప్రజలను తిరుగుబాటు చేసేవారిగా వారిని ప్రేరేపింపలేదా? వీళ్ళు ఏదో పరిశుద్ధులుగాను, నిజమైనవారిని అపవిత్రులుగాను చిత్రించలేదా? చదవండి ఈ వాక్యాలు: ప్రధానయాజకుడైన యెహోషువ మలిన వస్త్రములతో కనపడగానే సాతాను ఫిర్యాదియై నిలబడలేదా (జెకర్యా 3వ అధ్యాయం)

ఆఖరికి అపోస్తలుల కాలంలో అపోస్తలులనుండి వేరైన సున్నతి గుంపువారు (అ॥కార్య 15:1,2,34) సహితం విశ్వాసులను కలవరపరచలేదా? అపోస్తలులకు వ్యతిరేకంగా మాట్లాడలేదా? ఇది వాక్యం ఎరిగిన వారికే తెలుసుకదా!

నాకు తెలిసిన ఒక బ్రదర్ ఎంతో కష్టపడి మంచి సమాజం కట్టాడు. మంచిగా సేవ జరుగుతుంది. ఈలోగా అక్కడే ఉన్న సాతాను ఒకడు దాన్ని దోచెయ్యాలని ప్రయత్నించాడు. ఏదో విధమైన ఎలిగేషన్స్ తీసుకొచ్చి దాన్ని దొంగిలించాలని చాలా పన్నాగాలు పన్నాడు. అతడేమో స్థానికుడు. పాస్టర్ బయటనుండి వచ్చినవాడు. గనుక జాగ్రత్తగా ప్లాన్ చేసాడు. సమాజ విశ్వాసులకి-పాస్టర్‌కి మధ్య దళారీలా ప్రవర్తించి విశ్వాసులు పాస్టర్‌తో మాట్లాడకుండా-పాస్టర్ విశ్వాసులతో మాట్లాడకుండా ఉండేలా మధ్యవర్తిత్వం (పశువుల పొసుగుడివాడిలా) చేసి జాగ్రత్తగా విశ్వాసులను లాగాడు. అందులోకి అతడు స్థానికుడు+బంధువు గనుక అతని బంధువులు, స్థానికులు అతనిని సపోర్టు చేసారు (న్యాయాధి 9:2,3). ఈ సపోర్టును ఆధారంగా తీసుకుని పాస్టరుపై రిపోర్టులు తయారు చేసి అనేకమైన ప్రదేశాలకి ఎక్స్‌పోర్టు చేసాడు. ఇతడు సువార్త చేసి విశ్వాసులను రక్షించింది ఏమీలేదు గాని పాస్టర్ ద్వారా రక్షించబడిన వారి దగ్గర చందాలు వసూలుచేసి ఒక కౌజుపిట్ట సంఘం కట్టి, పాస్టర్ ద్వారా పరిచయం అయ్యినవారితోనే దానిని ఓపెన్ చేయించి, పాస్టర్ ద్వారా పరిచయం అయ్యిన వారితోనే ప్రసంగాలు చెయ్యించి, పాస్టర్ ద్వారా పరిచయం అయ్యిన ఒక పెద్దాయన ద్వారానే అభిషేకం పొంది, బోర్డుమార్చి, యషువకు మారుగా యెషువ అంటూ యూదుడు కాకపోయినా యూదుడిలా వేషం వేసి (ప్రకటన 2:9) ప్రజలదగ్గర ఎంతో పరిశుద్ధుడిలా నటిస్తూ ఫేస్‌బుక్‌లో దొరికిపోయాడు. నటన, రంగు ఎంతోకాలం నిలువదు. అన్యుడు సున్నతి చెయ్యించుకుని, ప్రార్థన శాలువ కప్పేసుకుని, కిప్పా పెట్టేసుకుంటే యూదుడు అయ్యిపోడు (గలతీ 2:11-16). యూదుడు యూదుడే, అన్యుడు అన్యుడే. ఒక అన్యుడు మెస్సీయను నమ్మితే అతను మెస్సీయానిక్ జెన్‌టైల్ అవ్వుతాడు గాని మెస్సీయానిక్ జూ అవ్వడు. ఇది నగ్నసత్యం. ఒక యూదుడు మెస్సీయను నమ్మితే అతను మెస్సీయానిక్ జూ అవ్వుతాడు. గనుక నటించడం ఆపేయడం చాలామంచిది. స్కెవయను కుమారుల్లా నటిస్తే, దయ్యం ముందు దిగంబరులైనట్లే వాక్యం ముందు మీ బ్రతుకు పటాపంచలైపోతాది.

- ఎవడో పరశరీరాన్ని ప్రేమించాడని పాటలు పాడే నీవు, పరమతండ్రి భార్యనే (సమాజమును) నీవు మోహించి ఉంచుకోవడం అది ఎలా వాక్యప్రకారం కరెక్టో నాకు చెప్పు. ఇంత నీచమైన పనికి దిగజారిన నీవు బెసోరా వర్కర్ ఎలా అవుతావు? ఏమిటి నీ బెసోరా (సువార్త)? ఎవరో చేసిన సువార్తను నీవు చేసినట్లు చూపించడమా? ఎవరి ద్వారానో రక్షించబడిన విశ్వాసులను నీ విశ్వాసులుగా చూపించడమా? కౌజుపిట్ట సంఘానికి(యిర్మీయా 17:11) సత్య సమాజమునకు (1తిమోతి 3:15) తేడా నీకు తెలుసా? నిన్ను ఎవడు పిలిచాడో నీకు ఇంకా ముందు ముందు అర్థమవుతాది. వేచి చూస్తూ ఉండు.

విశ్వాసులారా! జ్ఞానం లేని యోచనలేని మీరు ఇలాంటి సాతాను సేవకుల ద్వారా మోసపోకండి. ఇలాంటివాళ్ళను పరమతండ్రి పిలవడు. వీళ్ళ స్వార్థం కోసం, బ్రతుకుదెరువు కోసం ఎత్తిన అవతారమే తప్ప, నిజంగా సువార్త భారం ఉండి కాదు.

కరీంనగర్ నుండి ఒకడు వచ్చాడు. యషువ మెస్సీయ సేవ చేస్తానని నా ఇంట్లో చాలాకాలం ఉన్నాడు. అన్నా-అక్కా అంటూ చాలా బాగానే ఉన్నాడు. ఈలోగా అతని రక్తసంబంధికి ఏదో సమస్య వచ్చింది. వెంటనే సర్దుకుని పోయాడు. ఏదో టెంపరరీ ఉద్యోగం చేసుకుంటున్నాడు. మరి సేవ సంగతి ఏమిటి? పొయ్యి దగ్గర ఆకుమడిలా అమిరిపోవాలి. కాని పరమతండ్రి వాక్యానికి అది వ్యతిరేకమని వీళ్ళకి బాగా తెలుసు (మత్తయి 13:57, లూకా 4:24) అయినా స్వంత స్థలాన్ని గాని, బంధువుల్ని గాని, ఇల్లు వాకిలి గాని, భార్య పిల్లలను గాని, వదిలి పరమతండ్రి చెప్పే స్థలానికి వెళ్ళి వీళ్ళు సేవ చేయరు. ఎందుకంటే తప్పుడు విశ్వాసులు (వాక్యం ఎరుగని విశ్వాసులు) వీళ్ళని కోరుకుంటారు. అందుకే విశ్వాసులు చెప్పినట్లు వీళ్ళు వింటూ, వాళ్ళు చెప్పినట్లు చేస్తూ ఉంటారు.

మమ్మును ఏలువానిగా ఉండు అని ఇశ్రాయేలీయులు గిద్యోనును కోరలేదా? న్యాయాధి 8:22-26, తర్వాత వారంతా ఏమయ్యారో మీరే చదివి నాకు చెప్పండి. న్యాయాధి 8:27. బంగారు దూడని తయారు చెయ్యమని అహరోనుకి విశ్వాసులు కానుకలు ఇవ్వలేదా? తర్వాత వాళ్ళు ఏమయ్యారు?

మా రక్తసంబంధివిగదా! నీవే మాకు నాయకుడిగా ఉండు అని షెకెము వారు అనలేదా? (న్యాయాధి 9:2) తర్వాత ఏమి జరిగిందో చదవండి-న్యాయాధి 9:22-24,56,57

పరమతండ్రి చిత్తము ఎరుగకుండా, పరమతండ్రి సేవచేస్తున్నామని చెప్పే క్రైస్తవబోధకులు ఎలా అక్రమస్తులో యషువ మెస్సీయ నామంలో కూడా ఇలాంటి అక్రమస్తులు అనేకమంది ఉన్నారు. వీళ్ళు అన్నీ తెలిసి చేస్తున్నారు గనుక వీళ్ళకి కఠినమైన శిక్ష ఉంటుంది. అనుకరణ చూసి మోసపోకండి. వీళ్ళంతా పరమతండ్రి పొలములో దూరి పరమతండ్రి ద్రాక్షతోటలను చెరుపుచున్న గుంటనక్కలు.

# ఇది శత్రువు చేసిన - చేస్తున్న - చేయబోయే పని - 3

శత్రువు అనేవాడు ఎలాగైనా వస్తాడు. ఏ రూపంలోనైనా వాడి పని వాడు చేస్తూ ఉంటాడు. వెలుపల శత్రువు ఒకరకంగా ఉంటే, లోపల శత్రువు ఇంకొక రకంగా ఉంటాడు. యషువ మెస్సీయకు శాస్త్రులు, పరిసయ్యులు, మతశాఖాధికారులు, ప్రధానయాజకులు, రాజకీయనాయకులు వెలుపల శత్రువులయితే, ఆయన పిలిచి, పోషించి, పెంచిన తన శిష్యులే తనకు శత్రువులవ్వడం, శత్రువులు చేసే పనులు చేయడం, శత్రువుకి ఉపయోగపడడం, ఆఖరికి ప్రధాన శత్రువుల చేతికి అప్పగించడం చూస్తే చాలా విడ్డూరంగా ఉంటుంది. పేరుకు శిష్యులుగా ఉండేవారే గాని అనేకమైన విషయాలలో (క్రియాపూర్వకంగా) శత్రువు చేయు పనులే చేసారు. అందుకే మెస్సీయ తరచుగా వారిని గద్దిస్తూ ఉండేవాడు.

విశ్వాసఘాతకుడు, నమ్మకద్రోహియైన ఇస్కరియోతు యూదా విషయంలో యషువ మెస్సీయ ఆత్మలో ఎంతో కలవరపడ్డాడు. మెస్సీయ విషయంలో సాతాను బయటవాళ్ళ ద్వారా పట్టుకోవడానికి ఎంతో ప్లాన్ చేసాడు కాని అది వాడివలన జరగలేదు. అందుకే ఆఖరిగా శిష్యులలోనుండే ఒకడ్ని కోరుకున్నాడు. వాడు మెస్సీయతో ఉంటూనే మెస్సీయకు విరోధులైన శాస్త్రులు, పరిసయ్యులు, ప్రధానయాజకులు మొదలగువారైన వారితో ఉండి ఆయనను అప్పగించడానికి సన్నాహాలు చేసుకుంటూ ఉండేవాడు. మత్తయి 26:14-16, మార్కు 14:10,11, లూకా 22:2-6, యోహాను 18:1-3., ఇస్కరియోతు యూదా సాతానుకి వశమై, సాతాను సంబంధులైన యూదులతో చేతులు కలిపి, వారి ధనమును ఆశించి మెస్సీయను వాళ్ళకు అమ్మి సొమ్ము తీసుకొని ఆయనను అప్పగించడాన్ని నిర్ణయించుకొని సమయం కోసం కనిపెడుతున్నాడు. అది అర్థం చేసుకొనిన మెస్సీయ కూడా తనపనిని తాను తొందరగా చేసుకోవడానికి నిర్ణయించుకున్నాడు. యోహాను 13:2-4. హృదయంలో తప్పుడు ఆలోచనలు పుట్టిన నాటి నుండే మనిషి చెడిపోతాడు యోహాను 13:2, ఆది 6:5. తప్పుడు మనుష్యులు ఎక్కువగా ఆలోచిస్తూ ఉంటారు. అందుకే వారి ఆలోచనలలోనే వారు తప్పిపోతూ, చెడిపోతూ ఉంటారు. పరమతండ్రిని అడగకుండా ఆలోచిస్తారు గనుకనే నాశనము అవ్వుతూ ఉంటారు యెషయా 30:1-5., అందుకే ఇస్కరియోతు యూదాకి పశ్చాత్తాపం వచ్చినా గాని, తిరిగి తండ్రి యొద్దకు రాలేకపోయి ఉరిపోసుకుని చచ్చాడు. గురువునే వంచించిన గురుద్రోహి గనుక, గురువు అన్నట్లే (మత్తయి 26:24, మార్కు 14:21, లూకా 22:22, యోహాను 13:30) అతనికి జరిగింది. బయటకు పోయాడు, డబ్బు సంపాదించాడు, శత్రువులతో కుమ్మక్కు అయ్యాడు, జరుగుతున్నదంతా పరిశీలిస్తున్నాడు. పశ్చాత్తాపం పడినా ఫలితం లేకపోయింది. తప్పిపోయిన కుమారుడిలా గాని, లేక ఆయనను ఎరుగనని ముమ్మారు బొంకిన పేతురువలె గాని పశ్చాత్తాపపడి తిరిగి గురువుయొద్దకు రాలేకపోయాడు. ఇస్కరియోతు యూదాలాంటి ఆత్మ ఉన్నవారెవరూ తిరిగి వెనుకకు రారు, రాలేరు. ఎందుకంటే నమ్మకద్రోహులు అలాగే ఉంటారు.

-ఈ విశ్వాస జీవితంలో కూడా మనల్ని వంచించడానికి సాతాను బయట వాళ్ళనే కాదు మనతో ఉన్నవారిని కూడా వాడుకుంటూ ఉంటాడు. అందుకే:

ఒకని ఇంటివారే వానికి శత్రువులు అవ్వుతారు.............................................. మత్తయి 10:36
సహోదరులుగా ఉంటూనే కొంపలు ముంచుతూ ఉంటారు........................................యిర్మీయా 9:4
మనకూడా తిరిగిన వాడే మనల్ని అప్పగించేస్తాడు............................................ లూకా 22:21
ప్రేమ ఒలకబోస్తూనే శత్రువుకు అప్పగించేస్తారు............................................. న్యాయాధి 16వ అధ్యాయం
మన రక్తసంబంధులే మనల్ని అల్లరి చేస్తూ ఉంటారు......................................... యోహాను 7:5,6
సంఘస్తులు కూడా అడ్డం తిరుగుతూ ఉంటారు................................................ 3యోహాను 9,10
ఒక్కొక్కసారి ఎవరూ మనపక్షంగా ఉండరు...................................................... 2తిమోతి 4:16
ఇహలోకమును స్నేహించి వెళ్ళిపోయేవారుంటారు............................................. 2తిమోతి 4:10
మనతో తిరుగుతూనే మనకి కీడుచేసేవాళ్ళు కూడా ఉంటారు................................. 2తిమోతి 4:14
భ్రష్టులై బోధకూడా మార్చేసే వారుంటారు....................................................... రోమా 16:17
పదవుల కోసం విడిపోయే వారుంటారు........................................................... 3యోహాను 9,10
అపోస్తులుల బోధను వ్యతిరేకించువారుంటారు.................................................. అ॥కార్య 15:1,24
చెలికాళ్ళు, పరిచయస్తులు మనతో మందిరానికి వచ్చిన సహోదరులు కూడా శత్రువులే........ కీర్తనలు 55:12-14
పరమతండ్రికి వ్యతిరేకమైన కౌజుపిట్ట సంఘాలు కడుతూ ఉంటారు...........యిర్మీయా 17:11, 1రాజులు 12:26-33

ఇట్టివారందరూ సత్యమునెరిగిన భ్రష్టులు. గనుక వీళ్ళని బాగుచేయడం జరగని పని హెబ్రీ 6:3-6., వీళ్ళు చెడిపోతూ వీళ్ళతో సహవాసం చేసేవారిని చెడిపివేస్తూ నాశనమునకు వెళ్తూ ఉంటారు. వీళ్ళకి మార్పుగాని, మారుమనస్సుగాని, పశ్చాత్తాపం అనేది గాని ఉండదు, రాదు. (యిర్మీయా 13:23,24)

బహుబలంగా పనిచేసే ఎవరినైనా బంధించాలంటే, ముందు అతని బలమేమిటో, బలహీనతలు ఏమిటో తెలుసుకుంటారు. ఒకవేళ అతనిని బంధించలేకపోతే అతని అనుచరులను లేక అతని కుటుంబాన్ని టార్గెట్ చేస్తారు. తద్వారా అతనిని బలహీనపరచడానికి లేక బంధించడానికి చూస్తారు అది సాతాను ప్లేన్. సిన్సియర్‌గా పనిచేసే ఏ ఆఫీసర్లనైనా చూడండి. వాళ్ళని అలాగే టార్గెట్ చేసి అణచివేయాలని చూస్తారు. కొన్ని కొన్ని సార్లు ట్రాప్స్ చేస్తూ ఉంటారు. లంచాలు యిస్తూ పట్టించినట్లు చూపిస్తారు లేక ఏదో ఒక స్త్రీని అడ్డుపెట్టి ఆడతారు. ఇలా రకరకాల నాటకాలు ఆడుతూ వాళ్ళని దెబ్బతీయాలని చూస్తారు. ఇది సాతాను యొక్క కుతంత్రము. ఒక్క పరమతండ్రి మార్గంలోనే కాదు, ప్రపంచంలో నీతిగా బ్రతకాలని నిర్ణయించుకునే పురుషుడు గాని స్త్రీ గాని తప్పనిసరిగా ఇలాంటి శోధనలగుండా వెళ్లవలసినదే. అది ఏ రంగంలోనైనా అంతే.

– టోనీసుక్లా అనే విదేశీయుడు మన మధ్యలో ఉన్నాడు. అతను ఇండియాకు ఎందుకు వచ్చాడో? అతని పని ఏమిటో? అతనిని ఎవరు పంపారో ఎవరికీ తెలియదు. కాని ఇక్కడకు వచ్చి అనేకమంది తప్పుడువాళ్ళు అన్నట్లుగా విదేశీయులకు తెలియపర్చి వాళ్ళకు వచ్చే సహాయాన్ని అణచివేసాడు. (ఇతను చేసిన దానిలో కొంత నిజముందేమోగాని, ఇతను చేసేది అంతా కరెక్టు కాదు). ఇతను ముఖ్యంగా నాపట్ల 4 విషయాలలో చాలా నీచంగా ప్రవర్తించి నాకు సైడ్ అయ్యాడు. నేను సున్నతికి వ్యతిరేకిని, దిత్వ సిద్ధాంతానికి వ్యతిరేకిని. ఒకసారి ఇతను "సున్నతి" విషయమై నాతో మాట్లాడటానికి వచ్చి, సమాధానం చెప్పలేక మెడికేటెడ్‌గా మంచిది అని సమర్థించుకుని వెళ్ళిపోయాడు. హృదయంలో ద్వేషం పెంచుకొని నన్ను దెబ్బతీయాలనే చూస్తున్నాడు. అందులో భాగంగా

- నజరేన్ ఇశ్రాయేల్ బుక్ విషయంలో (నార్మన్ విల్స్‌కి నాకు మధ్య దూరాడు, భేదము కలుగజేసాడు)
- మందవల్లిలోని పాస్టర్ మోషే విషయంలో (మోషేకి నాకు మధ్య దూరాడు, భేదము కలుగజేసాడు)
- ఫ్రాంక్ బ్రౌన్ అనే వ్యక్తి విషయంలో (ఫ్రాంక్ బ్రౌన్‌కి నాకు మధ్య దూరాడు, భేదము కలుగజేసాడు)
- సున్నతి, దిత్వ సిద్ధాంత విషయంలో నాతో ఇతనికి వివాదములు ఉన్నాయి.

వీటిని ఆధారం చేసుకొని నామీద ఏదో పెత్తనం చేయాలని చూసాడు. అవతలకి పొమ్మన్నాను. పోయి నన్ను దెబ్బతీయాలని/అవకాశం కోసం ఎదురు చూస్తూ దెబ్బతీస్తూ వస్తున్నాడు. ఒకరోజు నల్గొండ జిల్లాలో ఒక వివాహం చేయడానికి నేను వెళ్ళితే, స్టేజీ మీద కూర్చుని ఉన్నాడు. మేమిద్దరం మాట్లాడుకోవడంలేదు. అయినా నేనే తగ్గించుకుని "షలోం బ్రదర్" అని నా చేతిని అందించాను. అతను తిరస్కరించి: వెళ్ళిపోతూ నా చేతిలో ఈ లెటర్ పెట్టి వెళ్ళిపోయాడు. చూడండి ఇతని లెటర్.


Issac,
The reason I am not on friendly terms with you is because you send all three of your children to school on Sabbath and have stated that after their schooling that they will also do their jobs on Sabbath.
People who do these things are breaking the 4th commandment. If we knowing break the 10 commandments, we have no salvation.
Tony B. Suckla
16-5-2010

Issac!
The reason I am not friendly terms with you is: because you send all three of your children to school on Sabbath and have stated that after schooling that they will do their jobs on Sabbath. People who do these things are breaking the 4th commandment. If we knowing break the 10 commandments, we have no salvation.
Tony B. Suckla, 16-5-2010

ఈ సాతాను సంబంధికి నాలో ఏమి లూప్‌హోల్స్ దొరకకపోవడంతో మా పిల్లలపై ఏడ్వడం ప్రారంభించాడు. అలా దెబ్బతీయాలని ప్రయత్నించాడు. ఈ లెటర్ విదేశీయులకి పంపిస్తే చాలామంది బాగా గడ్డిపెట్టారు. మీరు కూడా కొంచెం గడ్డి పెడతారనే పత్రికలో వేస్తున్నాను. ఇతని విషయాలు, ఇతని పరిచర్య విషయాలు, ఇతని మోసపు క్రియలు తర్వాత వ్రాస్తాను. అప్పుడు మీరే చెప్పవచ్చు ఇతను ఎలాంటివాడో? కొంచెం వేచి చూడండి. ఒక మనిషిని దెబ్బతీయడానికి వాళ్ళ కుటుంబాన్ని ఎలా టార్గెట్ చేస్తున్నారో చూడండి.

రీసెంట్‌గా ఇంకొకడు ఇతనికి జాయింట్ అయ్యి, నా భార్యతోను, పిల్లలతోను ఏవేవో విషయాలు మాట్లాడి వాళ్ళకు తెలియకుండా వాటిని రికార్డు చేసి రాజమండ్రిలోను, ధవళేశ్వరంలోనూ వినిపించడం మొదలెట్టాడు. ఈ విషయం మా బ్రదర్ నాకు చెపితే: ఆ సాతాను బాబు గారి అసలు రూపం బ్రదర్ ఐజక్ గారు చూపిస్తానంటున్నారు వస్తారా? అని అడగమన్నాను. సాతాను ఆత్మ ఉన్నవాడు సాతాను మాటలను ప్రేమిస్తాడు, సాతానుకి సపోర్టు చేస్తాడు, సాతానుతో సహవాసం చేస్తాడు. తండ్రి ఆత్మ ఉన్నవాడు తండ్రి ఆత్మగలవాళ్ళతో ఉంటాడు. అది అంతే: యుద్ధరంగంలోకి దిగాక, వెనుదిరగడం అనేది తండ్రి బిడ్డలకు ఉండదు. వెనుకంజ వేయనివాడే తండ్రి సంబంధి: చదవండి ఈ వాక్యాలు: సామెతలు 30:30,31, లూకా 9:62 యుద్ధరంగంలోకి దిగాక ఇక సెంటిమెంట్స్ ఉండవు (నిర్గమ 32:26-28) సెంటిమెంట్స్ లేని బోధ యషువ మెస్సీయ చేసాడు మత్తయి 10:37-39. మెస్సీయ గారికే లేని సెంటిమెంట్స్ (లూకా 2:48-49, మత్తయి 12:46-50, యోహాను 2:2-4) మెస్సీయను వెంబడించువానికి ఎలా ఉంటాయి? ఒక యావె సేవకుని మీద చెడుగా మాట్లాడడానికి నాలుక ఆడించడానికి అలవాటుపడిన విశ్వాసి విషయంలో యావెజనుడు ఎందుకు సైలెంట్‌గా ఉండాలి? నీవు ఏ నిందలైనా వేయడానికి నోరు తెరిచి నీ యిష్టం వచ్చినట్లు మాట్లాడుచున్నప్పుడు, నీ గూర్చి మేమెందుకు మాట్లాడకూడదు? నీవు మమ్ములను మా కుటుంబాలను అల్లరి చేస్తున్నప్పుడు, నిన్ను, నీ కుటుంబాన్ని మేము అల్లరి చేయడం తప్పు ఎలా అవుతుంది? అది నీవు కొలుస్తున్న కొలతే గదా! మేము నీకు కొలుస్తున్నాము. ఇది బైబిలు రూలు కాదా? చదువు మత్తయి 7:12. పెంచిన కుక్క కరిస్తే మనం ఏమి చేస్తాము? అదే బయట పిచ్చికుక్క అయ్యితే చావబాదవచ్చు. కాని పెంచిన కుక్క కదా! అనుకుని భరించుకుంటున్నాము. అయినా సిగ్గు నీతి లేని ఈ యషువ మెస్సీయ జనాంగము, అన్యులకన్నా, క్రైస్తవులకన్నా చాలా హీనంగా తయారయ్యారు యెహెజ్కేలు 5:5-8. సత్యములో ఉన్నవారు గదా! పరిశుద్ధ నామమును ఉచ్చరిస్తున్నవారు గదా! అని సరిపెట్టుకుంటున్నా/ సమర్థించుకుంటున్నా వీళ్ళ ఆగడాలు రోజు రోజుకీ పెచ్చుపెరిగిపోతున్నాయి. ఏదో విధంగా బలంగా పనిచేసేవాళ్ళని దెబ్బతీయాలని కుట్ర మీద కుట్ర చేస్తూనే ఉన్నారు. ఏవేవో తప్పులు పట్టాలనీ, ఏవో నిందలు, సాకులు భూతద్దంలో పెట్టి చూపించి పరమతండ్రి సేవను నాశనం చెయ్యాలని చూస్తున్నారు. అందుకే చెడు చెప్పుకుంటూ (సువార్త కాదు) పిచ్చికుక్కల్లా తిరుగుతూ అమాయక విశ్వాసులను నాశనం చేసేస్తున్నారు.

ఒక పెద్దాయన మా విశ్వాసిని ఒకాయనను చూసి "షలోం బ్రదర్" అని పలకరించి, - - - బాబు మీకు రికార్డింగ్ వినిపించలేదా? అని అడిగాడట. "ఈరోజు ఆయన భార్య, పిల్లల రికార్డింగ్ వినిపించినట్లే రేపు మీ భార్య, పిల్లల రికార్డింగ్ వినిపిస్తే మీకు తెలుస్తాదా వాడి మోసం? అంతవరకూ మీకు అర్థం కాదా?" అని అడిగితే నోరుమూసుకున్నాడట. అందరూ ఇతనిలాంటి పిచ్చోళ్ళు ఉంటారా? పరమతండ్రి బిడ్డలు మాటలను పరీక్షించుకుంటారు యోబు 12:11, 34:1-4., వాళ్ళని ఎవరూ మోసగించలేరు. నీవు చేస్తే తప్పుకాదా? మేము చేస్తే తప్పా? నీవు అంత పెర్‌ఫెక్టా? యషువ మెస్సీయ నామము ధరించి నీవు నేర్చుకున్నది ఇదేనా? ఏది నీలో ఉన్న తండ్రి ఆత్మ?

మా తమ్ముడు మీద ఎవరో వచ్చి చెడు చెపితే వాళ్ళని ఆదరించి, వాళ్ళకి డబ్బుయిచ్చి మా తమ్మునికి వ్యతిరేకంగా వాళ్ళతో కలిసి వాళ్ళతో తిరుగుతూ మా తమ్ముని గూర్చి చెడుగా మాట్లాడుతూ ఉంటే నన్ను చూసి మా తమ్ముడు ఏమనుకుంటాడు? మా అన్నయ్యే అని అనుకుంటాడా? లేక నా శత్రువులతో చేయి కలిపిన శత్రువు అనుకుంటాడా? తమ్ముడు-అన్నల బంధం గురించి నీకు తెలుసా?

మనం కనుకున్న పిల్లలపట్ల పరమతండ్రి చిత్తము ఏదో ఎరుగని మనము, ఎదుటివారిపట్ల పరమతండ్రి చిత్తము ఏమిటో ఎలా తెలుసుకోగలము? దైవజనులను సాతాను శోధించడం ఏమిటండీ! అని అడిగాడొకడు. ఈ వాక్యాలు చదువు అన్నాను: మత్తయి 4:1-11, మార్కు 1:12,13, లూకా 4:1-13 శోధించబడడం వేరు, పాపం చేయడం వేరు. ప్రతీ మనిషి శోధించబడవచ్చు కాని పాపంలో కొంతమంది మాత్రమే పడతారు. శోధించబడటం తప్పేమీ కాదు. పాపంలో పడటమే తప్పు. హెబ్రీ 4:15 చదువు అన్నాను. ఒక మంచి విశ్వాసుల కుటుంబం నాకు తెలుసు. ఆ కుటుంబంలో అబ్బాయి ఒక అన్యురాలను ప్రేమించాడు. అది తల్లిదండ్రులకు ఇష్టంలేదు. కాని ఆ అబ్బాయి ఆమెనే చేసుకుంటాను లేకపోతే జీవితాంతమూ ఇలాగే ఉండిపోతాను అన్నాడు. అలా 4-6 సం॥రాలు ఉండిపోయాడు. అప్పుడు ఆఖరికి అదే అమ్మాయిని యిచ్చి పెండ్లి చేసారు. యావె చిత్తం ఇలాగుంటే మేమేమి చేయగలమండి? అని సమర్థించుకున్నారు. ఏ ఎందుకు? విశ్వాసులేగదా! భక్తులేగదా! 4-6 సం॥రాలు సమయం ఎందుకు పట్టింది? అది మీ మూర్ఖత్వమనుకోవాలా? లేక సాతాను బందిఖానా అనుకోవాలా? లేక మీరు వెంటనే పరమతండ్రి మాటకు విధేయులు కాలేదు అని అనుకోవాలా? మన చెయ్యిదాటిపోతుంటే తండ్రి చిత్తం (అ॥కార్య 21:10-14) మనచేతిలో ఉన్నంతసేపూ మన చిత్తమా? అవును. మనచిత్తం మనం నెరవేర్చుకుంటాము గనుకనే ఆయన చిత్తం మనకు ముందుగా/తొందరగా తెలియడం లేదు. అలాగే ఎదుటివారి జీవితాలకు జరుగుతూ ఉంటాయి. గనుక మన పొరపాట్లు మనం కప్పేసుకుని ఎదుటివారిని బయటపెట్టడం సాతాను కార్యం అనిపించుకుంటుంది. పరమతండ్రి చిత్తం ఎవరి పట్ల ఏ విధంగా ఉందో తెలుసుకోకుండా మాట్లాడకూడదు. 4-6సం॥రాలు కాబోయే కోడలును ఎన్నో రకాలుగా తిట్టిన ఈ భక్తులు/విశ్వాసులు, యిప్పుడు "మా కోడలు చాలా మంచిది, మా కోడలు సో అండ్ సో" అని గొప్పలు చెప్పుతున్నారు. మరి ముందు తిట్టిన తిట్లు సంగతి ఏమిటి? అప్పుడు మంచిది కాదని చెప్పిన నోరు ఇప్పుడు మంచిదని ఎలా చెప్తుంది? ఇక్కడ మీ నిజాయితీ ఏది? మీ సిన్సియారిటీ ఏది? మీ నీతి ఏది? దీనికి మీ సమాధానం ఏమిటి? గనుక నోరు కాచుకొని బ్రతకడం నేర్చుకోండి. నోరు ఉంది కదా అని ఎదుటివాళ్ళని రకరకాలుగా మాట్లాడటం విశ్వాసులకు తగదు.

ఒక సం॥రము క్రిందట మాకు ఒక శోధన వచ్చింది. సాతాను ఒక్క విశ్వాసిని కూడా మందిరంలోనికి రానివ్వకుండా చేయడానికి కుట్రపన్నాడు. సాతాను ఎవరినైతే ఆవరిస్తాడో వాళ్ళు వాడి పనులు చేస్తూ ఉంటారు గనుక వాళ్ళ పనుల్లో వాళ్ళు నిమగ్నమై పరమతండ్రి మందిరానికి కళంకం తీసుకొచ్చే ఏర్పాటుల్లో వారు పనిచేస్తున్నారు. నేను ఈ విషయాన్ని గ్రహించి పస్కాకు రెండు నెలలనుండి ప్రార్థన చేస్తున్నాను. నా కుటుంబాన్ని (నా భార్యను-పిల్లలను) ప్రక్కకు ఉండమని చెప్పి, నేనే మందిరంలోనికి పోయి ప్రార్థన చేస్తున్నాను. "ఏది ఏమైనా ఈ సం॥రము పస్కా చాలా గ్రాండ్‌గా జరగాలని తండ్రీ అనేకమంది ఈ పస్కాకు రావాలి" అని పట్టుదలతో ప్రార్థన చేస్తున్నాను. ఒక 15రోజులు పోయాక ఒకాయన ఫోన్ చేసి మేము 10-15మంది పస్కాకి వస్తున్నాం బ్రదర్ అన్నారు. సరే రండి అన్నాను. ఆ తర్వాత నుండి చాలా ఫోన్లు వచ్చాయి మేము పస్కాకి రావాలనుకుంటున్నాము అని. రండి అన్నాను. అయితే చాలామంది బీద సువార్తికులు+బీద విశ్వాసులు ఉన్నారు వాళ్ళకి చార్జీలు కావాలి గనుక వాళ్ళ చార్జీలకోసం కూడా ప్రార్థన చేసాను. రెండు నెలల సమయంలో పరమతండ్రి నాకు ఒక లక్ష రూ॥లు కానుకలు రూపంలో పంపించారు. అందులో 10,000/- దశమభాగం తీసివేయగా ఇంకొక 5,000/- కలిపి మొత్తం 15,000/- (అక్షరాలా పదిహేనువేల రూ॥లు) పస్కాకు వచ్చిన సువార్తికులకు, బీద విశ్వాసులకు చార్జీలకు యిచ్చాను. బంపర్ పబ్లిసిటీ చేసాము. 10,000 కాపీలు పత్రికలు కొట్టించాము. ఆటోలలో పత్రికలు పంచాము. బైబిలు పండుగలు ఏమిటో అనేక క్రైస్తవ సంఘాలకు తెలియపరిచాము. మందిరానికి మంచి కలర్స్ వేసి క్రొత్త క్రొత్త విశ్వాసులతో పరమతండ్రి మందిరానికి తేజస్సు తీసుకొచ్చారు. సాతాను, వాడి అనుచరులు సిగ్గుపడేలా చేసాడు నేను నమ్ముకొనిన నా పరమతండ్రి. అనేకమంది సహోదరులు, అనేక ప్రదేశములనుండి వచ్చి పస్కాలో పాలుపొంది వెళ్ళారు. మందిరం కట్టిన దగ్గరనుండి ఇప్పటివరకూ రాలేనంత మంది ఈ పస్కాకి వచ్చారు. సింగిల్ పైసా నా చేతిలో లేకుండా, మహా భయంకరమైన శోధన సమయంలో పరమతండ్రి నా పట్ల చేసిన అద్భుతం ఇది. నేను ఆయననే నమ్మాను. గనుక ఆయన నన్ను సిగ్గుపడనివ్వలేదు. ఇకముందు కూడా నేను సిగ్గుపడను. (కీర్తనలు 34:6-10) అని ధైర్యంగా చెప్పగలను. నేను నమ్మినవానిని నేనెరుగుదును అని సౌలులా ధైర్యంగా చెప్పగలను. గనుక సాతానా! నామీద అతిశయపడకు, అసూయపడకు. ఇది విశ్వాసంతో కూడిన పరిచర్య. విశ్వాసుల అండతో జరిగేదికాదు. వెనుకటికి ఒక ముసలిది "నా కోడిపుంజు వలనే ఈ గ్రామం తెల్లవారుతుంది, నా కుంపటిలో నిప్పువలనే ఈ నివాసులంతా వంట చేసుకుంటున్నారు" అని అతిశయపడి/గర్వపడి అడవిలోకి పోయిందట. గ్రామంలో తెల్లవారలేదా? గ్రామస్థులు వంట చేసుకోలేదా? సాతాను ఆత్మకు బానిసలైన విశ్వాసులారా! మీరు లేకపోతే సువార్త ఆగిపోతాదా? లేక మందిరం మూతపడిపోతాదా? మిమ్మల్ని అడవిలో ఆల్‌రెడీ ఒక సింహం మింగేసింది. మీరు ముందు ఆ సింహపు కడుపులోంచి బయటకు రండి. యూదాగోత్రపు సింహానికి (పరమతండ్రి ద్వారా పిలువబడిన యాజకునికీ) గర్జించు సింహానికీ (సాతాను ద్వారా పిలువబడిన యాజకుడికీ) తేడా తెలియని మీరా విశ్వాసులు? పరమతండ్రి చేతిక్రింద పెడితే చేతిక్రిందే ఉండాలి (సంఖ్యా 4:28,33) విశ్వాసులైన మీ గూర్చి మిమ్మును సత్యమైన మార్గములోనికి నడిపించిన నాయకుడు పరమతండ్రికి లెక్క అప్పగించాలి. హెబ్రీ 13:7,17., తోడేలు చర్మంధరించిన సాతానుని చూసి తిరుగుబాటు చేస్తే (అ॥కార్య 20:29,30) మీకు శిక్ష తప్పదు. పరమతండ్రి కట్టించిన మందిరాన్ని నాశనం చేయాలని చూసిన ఏ విశ్వాసినీ పరమతండ్రి వదలడు (1కొరింథీ 3:17) మిమ్ములను మీరు పాడుచేసుకొనినా, లేక ఎవడి ద్వారానైనా మీరు పాడైనా ఎలోహీంకూడా మిమ్మును పాడుచేస్తాడు. పరమతండ్రి మందిరముతో వేళాకోళం ఆడకండి, మీ నాశనము మీరే కొనితెచ్చుకోకండి. పరమతండ్రి తన ఆలయములో ఉన్నాడు. కీర్తనలు 11:4

పస్కా గ్రాండ్‌గా జరిగిన తర్వాత ఆయన ఆలయంలో ప్రార్థన చేస్తున్నాను. ఈలోగా ఒక సహోదరుడు వచ్చారు. మీ పత్రికలన్నీ ఒక బుక్‌గా తయారుచేస్తాను అన్నారు. సరే చేయండి అన్నాను. ఈలోగా జూన్ పత్రిక చూసి చాలా ఇష్టపడిన ఆ సహోదరులు మొత్తం 10,000 కాపీలు వెయ్యించి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు అందేలా చేసారు. దానితో ఫోన్లమీద ఫోన్లువచ్చాయి. చాలామంది సత్యమును తెలుసుకుని చందాదారులుగా చేరారు. కాని పాస్టర్లు బూతులు, బండబూతులు తిడుతూ చాలా నీచంగా ప్రవర్తిస్తున్నారు. ఏది ఏమైనా చాలామంది సత్యమును తెలుసుకున్నందుకు సంతోషిస్తున్నాం. శుభవార్త, బైబిల్ టివి మొ॥గు టి.వి చానల్స్‌లో మాట్లాడటానికి సన్నాహాలు చేస్తున్నాం. శుభవార్త మేడమ్ ప్రిసిల్ల ధైర్యం, వారి భర్తను కలిసి మాట్లాడి వచ్చాము. ఆ సహోదరికి పరిశుద్ధ నామములతో కలిగిన బైబిలును ప్రజెంట్ చేసాము. అటులనే బైబిల్ టివి అధ్యక్షులు క్రిష్టాఫర్ బోడ గార్ని కూడా కలిసి మాట్లాడి వచ్చాము. వారు కూడా అంగీకరించారు. అయితే డబ్బు కోసం ఎదురు చూస్తున్నాం. ఆయన ద్వారం తెరిస్తే చాలా సింపుల్‌గా లక్షలమందికి సత్యాన్ని ప్రకటించేస్తాం. అబద్ధబోధకులనందరినీ అరికట్టేస్తాం. ఇది పరమతండ్రి పరిచర్య. దీనిని సాతానుగాని, వాడి అనుచరులు గాని ఆపలేరు. కొంచెం ఆలస్యం అవ్వవచ్చేమోగాని అది జరగకమానదు. సత్యమును ప్రకటించడానికి మెజారిటీ ప్రజలు అవసరలెద్దు. సాతాను+వాడి అనుచరులు ఎన్నిరకాలుగా ఈ పనిని పాడుచేయాలని ప్రయత్నించినా, ఇది దినదినమూ అభివృద్ధి చెందుతునే ఉంటుందిగాని బ్రేక్ అయ్యే ప్రసక్తేలేదు. ఇది నా ప్రగాఢ విశ్వాసం. మీరు కూడా ప్రార్థించండి. సాతాను ఎన్ని విధాల, ఎందరి ద్వారానైనా మాకు బాధలు కలుగజేసినా మేము పరమతండ్రి పనిని మాత్రం చేయక మానము.

## పర్ణశాలల పండుగకు ఆహ్వానం
**అక్టోబర్ 12 రాత్రినుండి 20 రాత్రి వరకు**

# యావె ధర్మశాస్త్రమందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు!!!

బ్రదర్ పి. రాజు

గొఱ్ఱె కసాయివాడినే నమ్ముతుంది అనేది నానుడి. ఆత్మీయంగా గొఱ్ఱెలు మనుష్యులకు సాదృశ్యం (యెహెజ్కేలు 34:31) గొఱ్ఱెలకాపరి ఎలోహీం అయిన యావె – **నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని. మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణం పెట్టును** (యోహాను 10:11) అని రక్షకుడైన యషువ మెస్సీయ ప్రకటించాడు. అదేవిధంగానే గొఱ్ఱెలమైన మనకొరకు ఆయన ప్రాణం పెట్టాడు. నిజమైన కాపరి తన గొఱ్ఱెలను రక్షించుకోవడానికి ప్రాణాలకు తెగిస్తాడు. దావీదును చూడండి! ఎంత మంచి కాపరి కదా! తన గొఱ్ఱెలను భక్షించడానికి వచ్చిన ఎలుగుబంటితోనూ, సింహంతోనూ పోరాడి తన గొఱ్ఱెలను రక్షించాడు. అదే దావీదు వంశం నుండి ఉద్భవించిన యషువ మెస్సీయ సమస్త మానవాళిని వారి పాపములనుండి రక్షించుటకొరకు తన అమూల్యమైన, నిర్దోషమైన రక్తం మ్రానుమీద చిందించాడు. ఆయన చిందించిన రక్తం ద్వారా మన పాపములకు క్షమాపణ దొరకడమే కాకుండా మనకు నిత్యజీవమునకు వారసులమయ్యే భాగ్యం కలిగింది. అటువంటి గొప్ప కాపరియైన యషువ మెస్సీయను మానివేసి కసాయివాడైన సాతానును వెంబడిస్తున్నారు ఈనాటి క్రైస్తవులు. ఇది వినడానికి చిత్రంగా ఉన్న కఠోర సత్యం. పరమతండ్రియైన యావె రక్షకుడు అయితే సాతాను భక్షకుడు. ఈ సాతాను అస్తమానం ఎవరిని మ్రింగుదుమా అని గర్జించు సింహంవలె తిరుగుతున్నాడు. ఆదినుండి సాతాను తన మోసంతో ప్రజలను వారి నిజ రక్షకుడైన యావెనుండి దూరం చేస్తున్నాడు. ఈ సాతాను అబద్దానికి జనకుడు. అబద్దాన్ని ప్రజల హృదయాలలోనికి చొప్పించి, ఆ అబద్దాలనే ప్రజలు నమ్మేలా చేయడంలో చాలా నేర్పరి. వీడు క్రూరమైనవాడైనప్పటికీ పైకి ఎంతో మృదువుగా కనిపిస్తాడు. మెత్తగా మాట్లాడి చాలా సుళువుగా పాపం చేయించేస్తాడు. ఆదియందు పరమతండ్రి భూమ్యాకాశ్యాలను వాటిలోని సమస్తాన్ని సృజించిన తర్వాత నేలమంటితో నరుని చేసి అతని ప్రక్కటెముక నుండి హవ్వను తయారుచేసి వారిద్దరిని ఏదేను తోటలో ఉంచాడు. ఆ తోటలో ఫలములన్నిటిని తినవచ్చును గాని మంచి చెడ్డలు వివేకము చెట్టు ఫలములను తినకూడదని, వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదరని వారిద్దరికీ ఖండితంగా ఆజ్ఞాపించాడు. అలా కాలం గడుస్తున్న సమయంలో సాతాను రంగప్రవేశము చేసాడు. ఏ ఫలములను అయితే పరమతండ్రి తినవద్దని ఆజ్ఞాపించాడో ఆ ఫలములను తింటే వారు చావనే చావరని పైగా దేవదూతలవలె అయిపోతారని హవ్వను మభ్యపెట్టాడు. హవ్వ, ఆదాములు ఆ ఫలములను తినడం ద్వారా పరమతండ్రి హెచ్చరించిన విధంగా మరణాన్ని కొనితెచ్చుకున్నారు. దేవదూతలవలె కాలేదుగాని ఉన్న మహిమను పోగొట్టుకున్నారు. ఎలోహీం అయిన యావె అంటే సత్యం. ఆయన సత్యమునే చెప్పాడు. ఆ విధంగా చివరకు ఆదాము, హవ్వలు చనిపోయారు. సాతాను అబద్దాలకోరు కాబట్టి వారు చావరని చెప్పిన విధంగా జరగలేదు. వాస్తవానికి సాతాను ఉద్దేశ్యం వీరిద్దరూ చావాలనే. కాబట్టి చావరనే చిన్న అబద్ధం ఆడి వారిని చచ్చేలా చేసాడు. ఆనాటినుండి నేటివరకు అదేవిధంగా జరుగుతున్నది. ఎలోహీం అయిన యావె ఏదైతే చేయమని ఆజ్ఞాపిస్తున్నాడో ఆ ఆజ్ఞను పాటించకుండా చేయడం, ఏదైతే చేయవద్దని ఆజ్ఞాపిస్తున్నాడో దానినే ప్రజలందరిచేత చేయించడం అనేది ఈ సాతానుకు నిత్యకృత్యం అయిపోయింది. తన ప్రజల మేలు నిమిత్తము, వారి క్షేమము నిమిత్తము ఎంతో నీతియుక్తమైన ఆజ్ఞలను, కట్టడలను, తనను ఆరాధించడానికి తగిన నియామక కాలములను తన యిల్లంతటిలో నమ్మకస్తుడైన మోషే ద్వారా సమస్తమానవాళికి ఆయన తెలియజేస్తే వాటినన్నింటిని సాతాను నీరుకార్చేశాడు. ఈ పనికి అనేకులైన మనుష్యులను తన సేవకులుగా వాడుకొంటున్నాడు. వీరి పనేమిటంటే అబద్ధాలను పుట్టించడం, వాటిని బహు బలంగా ప్రచారం చేయడం. పైగా ఈ అబద్దాలన్నింటికీ దైవత్వాన్ని ఆపాదించడం. అయితే ఈ సేవకులుగాని, వారిని వెంబడించే విశ్వాసులకు గాని ఇవన్నియూ సాతానుచేత కల్పించబడ్డాయి అని తెలియక తాము చేసిందే సరియైనది అనే భ్రాంతిలో ఉన్నారు. అందుకనే **"వారు మానవులు కల్పించిన పద్ధతులు యావెఉపదేశములని బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుచుదురు"** (మార్కు 7:7) అని యషువ మెస్సీయ సెలవిచ్చుచున్నాడు.

**"ఇశ్రాయేలూ వినుము. మన ఎలోహీం అయిన "యావె" అద్వితీయుడగు "యావె". నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణశక్తితోను నీ ఎలోహీం అయిన యావెను ప్రేమింపవలెను. నేడు నేను నీ కాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను; సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెను. అవి నీ కన్నులనడుమ బాసికమువలె ఉండవలెను. నీ యింటి ద్వారబంధములమీదను నీ గవునులమీదను వాటిని వ్రాయవలెను."** అని మోషే ప్రకటిస్తుంటే అబ్బే! ఆజ్ఞలు కట్టడలు మనం పాటించనక్కరలేదు అవి ఇశ్రాయేలీయులకే అందుకనే ఇశ్రాయేలూ వినుము అంటున్నాడు అని క్రైస్తవబోధకులు ప్రకటిస్తున్నారు. పైగా ఈ ఆజ్ఞలు, కట్టడలను మ్రానుకు మేకుతో యషువ మెస్సీయ కొట్టివేసాడు అని అపోస్తలుడైన సౌలు మాటలను వక్రీకరించి వాటికి వీరి సొంత వ్యాఖ్యానాన్ని జోడించి విపరీతంగా ప్రకటిస్తున్నారు. దీనితో ప్రజలకు ఏది నీతో ఏది కాదో తెలియకుండా పోయింది. పైగా ఎవరైన నీతిని ప్రకటిస్తుంటే మాకంతా గందరగోళం ఉంది అని విశ్వాసులంటున్నారు. వాస్తవానికి గందరగోళం పుట్టించి ప్రజలను అయోమయంలో పడవేసింది సాతాను. పరమతండ్రియొక్క నీతి ఆదినుండి స్పష్టంగానే ఉంది. పురాతనకాలంనుండి ఆయన మార్గం ఒకేలా ఉంది. మార్గము తప్పి నడుస్తున్నది ప్రజలే. నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యితరముల వరకు కరుణించువాడనై యున్నాను" అని మోషే ద్వారా వాగ్దానము చేసిన రీతిగా ఆయన జరిగించుచునే ఉన్నాడు. ఆయన ఆజ్ఞలను పాటించబట్టే అబ్రహామును, ఇస్సాకును, యాకోబును దీవించాడు. యోబును దీవించాడు. ఆయన ఆజ్ఞను పాటించని సౌలును ఇశ్రాయేలీయుల మీద రాజుగా ఉండకుండా తొలగించి అతని స్థానములో ఎలోహీం యందు భయభక్తులు కలిగి ఆయన ఆజ్ఞలే, ఊపిరిగా జీవించుచున్న దావీదును రాజుగా నియమించాడు. రాజైన దావీదునకు ఎలోహీంయొక్క ఆజ్ఞల పట్ల ఆసక్తి ఎంత గొప్పదో ఈ క్రింది లేఖనాలు పరిశీలిస్తే మనకు అర్థమవుతుంది. **నీ ఆజ్ఞలను బట్టి హర్షించెదను అవి నాకు ప్రియములు** (కీర్తనలు 119:47) **నా హృదయమును నీవు విశాలపరచునప్పుడు నేను నీ ఆజ్ఞల మార్గమున పరుగెత్తుదును** (కీర్తనలు 119:32) **వేలకొలది వెండి బంగారు నాణెముల కంటె నీవిచ్చిన ధర్మశాస్త్రము నాకు మేలు** (కీర్తన 119:131) **నీ ఆజ్ఞల యందైన యధిక వాంఛ చేత నేను తెరచి ఒగర్చుచున్నాను** (కీర్తనలు 119:131) చూసారా దావీదునకు ఎలోహీం యొక్క ఆజ్ఞలపట్ల ఆసక్తి ఎలాంటిదో! ఇంత గొప్ప భక్తుడైన దావీదును కూడా బత్షెబ విషయంలో తప్పుచేసినప్పుడు యావె దావీదును శిక్షించాడు. వ్యభిచారము, నరహత్య అను రెండు ఆజ్ఞల విషయంలో వాటిని మీరినందుకు అతని కన్నకొడుకును చంపాడు. యావె దావీదును రాజ్యమువదిలి అడవులపాలు అయ్యేలా చేసాడు. **"నేడు మీకు ఆజ్ఞాపించుచున్న ఆయన ఆజ్ఞలనన్నిటిని అనుసరించి నడుచుకొనినయెడల ఈ దీవెనలన్నియు నీ మీదకు వచ్చి నీకు ప్రాప్తించును. నేడు నేను మీ కాజ్ఞాపించు ఆయన సమస్తమైన ఆజ్ఞలను కట్టడలను నీవు అనుసరించి నడుచుకొనవలెనని నీ ఎలోహీం అయిన యావె సెలవిచ్చిన మాట వినినయెడల ఈ శాసనములన్నియు మీకు సంభవించును."** అని పదేపదే మోషే ద్వారా సెలవిచ్చిన విధంగా ఇశ్రాయేలీయులు ఆయనయందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞలను పాటించినప్పుడు వారు సమస్తజనములకంటె ఎక్కువగా హెచ్చింపబడ్డారు. పాలు తేనెలు ప్రవహించు కనానుదేశంలో వారు ప్రవేశపెట్టబడ్డారు. ప్రపంచానికే శిరస్సుగా నియమించబడ్డారు. అంతటి ఉన్నత స్థితిలో ఉన్న ఇశ్రాయేలీయులు వారి ఉన్నతికి కారణమైన ఎలోహీం అయిన యావెను విసర్జించి అన్యదేవతలను పూజించారు. ఎలోహీం వారికిచ్చిన ధర్మశాస్త్రాన్ని పూర్తిగా ప్రక్కనపెట్టేశారు. అప్పుడు తన ప్రజలైన ఇశ్రాయేలీయులను వారి శత్రువుల చేతికి అప్పగించాడు. ఇలా వారు తమ ఎలోహీంను పూజింపకుండా, ఆయన ధర్మశాస్త్రాన్ని పాటించకుండా పలుమార్లు ఆయనకు కోపం పుట్టించారు. దానిఫలితంగానే పలుమార్లు వారు తమ శత్రువులచేతికి అప్పగింపబడ్డారు. నెబుకద్నెజరు, అష్షూరు రాజులు, మాదీయ, పారసీకులు, రోమన్‌లు ఇలా అన్యజాతుల వారు వీరిని పరిపాలించారు. సమస్తదేశములలోనికి చెదరగొట్టబడ్డారు. అక్కడ ఎన్నో బాధలకు గురయ్యారు. విశ్వాసులైన మీరు పరిశుద్ధ గ్రంథమును శ్రద్ధగా పరిశీలించినట్లయితే మన పితరులైన ఇశ్రాయేలీయులు ఏయే సందర్భాలలో దీవించబడ్డారో, ఏయే సందర్భాలలో శపించబడ్డారో మనకు స్పష్టంగా అర్థమవుతుంది.

ఆదిలో ఆత్మరూపియైన ఎలోహీం తన ప్రజలైన ఇశ్రాయేలీయులను "ఐగుప్తు" అను ఇనుపకొలిమిలోనుండి విడిపించుటకు తన సేవకుడైనన మోషేను ఏర్పరచుకున్నాడు. ఐగుప్తులో ఎలోహీం అయిన యావె మోషే ద్వారా మహాత్కార్యాలను, సూచక క్రియలను జరిగించి ఎఱ్ఱసముద్రములో ఐగుప్తీయులను ముంచివేసి తన ప్రజలను రక్షించాడు పాలు తేనెలు ప్రవహించు వారిని ప్రవేశపెట్టాడు. సమస్తదేశజనములలో ఇశ్రాయేలీయులను తనకు యాజక రూపమైన రాజ్యముగాను, పరిశుద్ధమైన జనముగా ఏర్పరచుకొన్నాడు. అదే ఎలోహీంయైన యావె సమస్త మానవాళిని పాపమునుండి విడిపించుటకు, మరణబంధకములను తెంచి వారికి నిత్యజీవము నిచ్చుటకు తానే శరీరధారిగా ఈ లోకంలో కన్యమరియ గర్భాన జన్మించాడు. మ్రానుమీద చిందించిన రక్తముతో ఆయన సర్వలోకముతో ఒక క్రొత్తనిబంధన చేసాడు. అదేమిటంటే ఎవరైతే యషువ మెస్సీయను తమ సొంత రక్షకుడిగా అంగీకరించి ఆయనయందు విశ్వాసముంచుతారో వారికందరికి పాపక్షమాపణ కలుగుతుంది. అలా పాపక్షమాపణ పొందిన మనం ఆయన ఆజ్ఞలను శ్రద్ధగా పాటించినట్లయితే యిహలోకములో ఎంతో దీవించబడతాము. నిత్యజీవాన్ని స్వతంత్రించుకుంటాము.

వాస్తవము ఇలాగుంటే ఆయనయందు విశ్వాసముంచితే చాలు ఇంకేమి చేయనక్కరలేదని సాతాను తన సేవకులైన క్రైస్తవబోధకుల ద్వారా ఊరూరా ప్రకటింపజేస్తున్నాడు. ప్రజలు వారి బోధపట్టుకొని నీతియుక్తమైన ఆజ్ఞలను గాలికొదిలేశారు. మనము ఎవరిని రక్షకుడుగా విశ్వసించుచున్నామో ఆయనే స్వయంగా చెప్పుచున్న మాటలను ఒకసారి పరిశీలించండి. అప్పుడు మీకే సమస్తం బోధపడుతుంది. ఇదిగో ఒకడు ఆయన యొద్దకు వచ్చి – బోధకుడా, నిత్యజీవము పొందుటకు నేను ఏ మంచి కార్యము చేయవలెనని ఆయనను అడిగెను. అందుకాయన –మంచి కార్యమును గూర్చి నన్నెందుకు అడుగుచున్నావు? మంచివాడొక్కడే . నీవు జీవములో ప్రవేశింపగోరినయెడల ఆజ్ఞలను గైకొనుమని చెప్పెను. (మత్తయి 19:16) **ధర్మశాస్త్రమునైనను ప్రవక్తలవచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకేగాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను**. (మత్తయి 5:17) ఇక సౌలుగారేదో ఆజ్ఞలు, కట్టడలను యషువ మెస్సీయ మ్రానుకు మేకుతో కొట్టివేసాడని ప్రకటించినట్టు ఈ అబద్ధబోధకులు ప్రకటిస్తున్నారు కదా! ఒకసారి ఆ సందర్భాన్ని కూడా చూద్దాం.

ఆదిలో ఎలోహీం అయిన యావె, మన పితరులైన అబ్రహాము, ఇస్సాకు, యాకోబులతో చేసిన వాగ్ధానం ప్రకారం ఇశ్రాయేలీయులను తన స్వకీయ జనాంగంగా ఎన్నుకొని వారికి సున్నతిని గుర్తుగా ఇచ్చాడు. తన ప్రజలైన ఇశ్రాయేలీయులు ఇతర జాతుల ప్రజలతో కలవకూడదనియు, వారి కుమారులకు తమ కుమార్తెలను పెండ్లికియ్యడం గాని, తమ కుమారులకు వారి కుమార్తెలతో వివాహం జరిపించడం గాని చేయకూడదని ఖండితంగా ఆజ్ఞాపించాడు. ఎందుకంటే అన్యజనులు ఎక్కువగా విగ్రహాలను పూజించేవారు. వీరికి ఎలోహీం అయిన యావెనందు విశ్వాసం గాని, ఆయన ఇచ్చిన ఆజ్ఞలను గురించిన జ్ఞానముగాని ఉండేది కాదు. అటువంటి వారితో ఇశ్రాయేలీయులు సాంగత్యం చేస్తే వీరుకూడా విగ్రహారాధనవైపు మరలిపోతారని ఎలోహీం అయిన యావె ఆ విధంగా ఆజ్ఞాపించాడు. **"ప్రయాసపడి భారము మోయుచున్న సమస్తప్రజలారా! నాయొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేస్తాను"** అని ప్రవక్త ద్వారా ప్రకటించినా ఎవరో కొద్దిమంది తప్ప అన్యజనులలో ఎవరూ ఆ పిలుపును అంగీకరించలేదు. అయితే ఎలోహీం అయిన యావె శరీరధారిగా భూమిమీదకు వచ్చి అన్యజనులయొక్క అవిశ్వాసమువల్ల కలిగిన పాపాన్ని మ్రాను మీద చిందించిన రక్తంతో పోగొట్టి వారిని కూడ తనయందు విశ్వాసముంచే భాగ్యాన్ని కల్పించాడు. తన ప్రజలైన ఇశ్రాయేలీయులతో సహపౌరులుగాను, సమాన వారసులుగాను, ఒక శరీరమందలి సాటి అవయవములుగాను చేసాడు. దీనితో సీన్ మారి ఎంతోమంది అన్యజనులు యషువ మెస్సీయ నందు విశ్వాసముంచసాగారు. ఆది అపోస్తలుల పరిచర్యవల్ల నానాటికి అన్యజనులు అనేకమంది యషువ మెస్సీయనందు విశ్వసించడం, యూదులతో కలిసి సమాజమందిరాలలో విశ్రాంతిదినములను ఆచరించడం వంటివి చేసేవారు. దీనిని చూచి సహించలేని దుర్మార్గులైన కొందరు యూదులు సున్నతి నిబంధన తెరపైకి తెచ్చి మీరు సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేరని అన్యజనులలో విశ్వాసులైనవారిని బెదరగొట్టడం ప్రారంభించారు. వీరి దుర్బోధను ఖండిస్తూ అపోస్తలుడైన సౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక 2వ అధ్యాయం 11నుండి 15వ వచనం వరకు ఆ విధంగా ప్రకటించాడు. ఇక్కడ యషువ మెస్సీయ కొట్టివేసింది నీతియుక్త ఆజ్ఞలను కట్టడలను కాదు గాని శరీరమందు సున్నతి పొందాక పోవుట వల్ల, అపరాధాన్ని శరీరమందు సున్నతిపొందక పోవుటవలన ఇశ్రాయేలీయులకు, మనకు మధ్య గోడగా ఉన్న ద్వేషాన్ని తన శరీరమందు కొట్టివేసాడని ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 2వ అధ్యాయం 11–15 వరకు వ్రాయబడిన లేఖనాల ద్వారా స్పష్ఠం చేయుచున్నాడు. మరియు మ్రాను మీద కొట్టివేసింది సున్నతి తప్ప ఆజ్ఞలు కాదని ఈ క్రింది లేఖనం చదివితే మరింత స్పష్టంగా అర్థం అవుతుంది. ఎలోహీం ఆజ్ఞలు అనుసరించుటయే ముఖ్యము గాని సున్నతి పొందుట యందు ఏమియు లేదు, సున్నతిపొందకపోవుటయందు ఏమియులేదు (1కొరింథీ 7:19)

ప్రియ సహోదరీ సహోదరులారా! ఆదినుండి పరమతండ్రియైన యావె యొక్క ఉద్దేశ్యము ఒక్కటే. పురాతనకాలం నుండి ఆయన క్రమము ఒకే విధంగా ఉన్నది. మన పితరులైన అబ్రహాము, ఇస్సాకు, యాకోబు మొదలగు భక్తులకు యావె తన్నుతాను తెలియబరచుకున్నాడు. వారు ఆయనయందు విశ్వాసముంచి తమ జీవితాంతం యావె యొక్క ఆజ్ఞచొప్పున జీవించారు. ఆయన భక్తుడైన అబ్రహాముతో చేసిన వాగ్ధానం ప్రకారం ఇసుక రేణువుల వలె అబ్రహాము సంతానాన్ని విస్తరింపజేసి వారిని తన స్వకీయసంపాద్యం చేసుకోవడానికి వారితో సీనాయి పర్వతము నుండి ఒక నిబంధన ఎలోహీం యావె చేశాడు. ఇశ్రాయేలీయులు తప్పక చేయవలసిన విధులు, అసలు చేయకూడని పనులు. అదేవిధంగా తనను ఆరాధించడానికి నియామకకాలాలు, పండుగలు, వాటి కట్టడలు వీటన్నింటితో కూడిన ధర్మశాస్త్రాన్ని మోషే ద్వారా ఇశ్రాయేలీయులకు ఇచ్చాడు . అప్పటినుండి తన ప్రజలకు అదే చట్టం అయ్యింది. ఇది శాశ్వతం. భూమి మీద మనుష్యులు జీవించినంత కాలం ఈ చట్టం ప్రకారం నడుచుకోవాలి. అందుకనే సహోదరులారా, మనుష్యుడు బ్రదికినంత కాలమే ధర్మశాస్త్రమతని మీద ప్రభుత్వం చేయుచున్నదని మీకు తెలియదా? (రోమా 7:1) అని సౌలు ప్రకటించుచున్నాడు. అదేవిధంగా అన్యజనులమైన మనం ఎవరినిపడితే వారిని పూజించుచూ ఎవరికిష్టం వచ్చినట్లు వారు జీవించుచున్నకాలంలో ఎలోహీంయైన యావె పాపులమైన మనలను రక్షించడానికి ఈ లోకానికి వచ్చి, మ్రాను మీద రక్తం చిందించి మన పాపాలను కడిగివేశాడు. మనము ఎరుగలేదు కాని ఆయనే మనలని ఎరిగి మనలను ప్రేమించాడు. ప్రపంచవ్యాప్తంగా తన సేవకులను పంపి తనను గురించి ప్రకటింపచేసాడు. ఆ బోధ విన్న వారందరు ఆయన యందు విశ్వాసముంచడం మొదలుపెట్టారు. నేడు మనం కూడా మన సృష్టికర్తయు, సర్వలోకరక్షకుడైన ఎలోహీం అయిన యావె నందు విశ్వాసముంచి మన జీవితాంతం ఆయన యొక్క ఆజ్ఞల చొప్పున జీవించాలి. కాని ఆ విధంగా చేయడంలేదు. దీనికి కారణం సాతాను ప్రేరేపితులైన రోమన్ కథోలిక్‌లు చేసినపని. **"ఆ రాజు మహోన్నతునికి విరోధముగా మాటలాడుచు మహోన్నతుని భక్తులను నలుగగొట్టును: అతడు పండుగ కాలములను న్యాయపద్ధతులను నివారణచేయబూనుకొనును"** అని ప్రవక్తయైన దానియేలు ద్వారా ప్రవచింపబడిన విధంగా కాన్‌స్టన్‌టైన్ చక్రవర్తి విశ్రాంతిదినమును ఏడవరోజునుండి, మొదటిరోజుకు మార్పిడి చేసాడు. ఆ తర్వాతనుండి పరమతండ్రియైన యావె స్వయంగా తన చేతితో రాసిన 10 ఆజ్ఞలను క్రమక్రమంగా మార్చివేశారు. ఇప్పుడు ఏకంగా ఆజ్ఞలు పాటించనక్కరలేదని ప్రచారం చేస్తున్నారు. ఈ విధంగా ఆయనను ఎరిగియున్నామని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొనని అబద్ధికుడు; వానిలో సత్యములేదు (1యోహాను 2:4) అని అపోస్తలుడైన యోహాను కుండబద్దలు కొట్టినట్టు చెప్పుచున్నాడు. దీనినిబట్టి "ఆయన యందు విశ్వాసముంచితే చాలు ఆయన ఆజ్ఞలు పాటించనక్కరలేదని బోధించేవారు నిజమైన పరమతండ్రి సేవకులా లేక అబద్ధానికి జనకుడైన సాతాను సేవకులా? మీరే తేల్చి చెప్పండి. సహోదరులారా! మనము ఎలోహీం అయిన యావె ఆజ్ఞలను గైకొనిన యెడల మాత్రమే ఎలోహీంను ఎరిగియున్నామని తెలిసికొందుము. అదేవిధంగా యావె యొక్క ఆజ్ఞలు పాటించడం ద్వారానే ఆయనను ప్రేమించినట్టు ఋజువుచేసుకోగలము (1యోహాను 2:3,4 మరియు 5:2,3) కాబట్టి మనము ఎలోహీం యొక్క ఆజ్ఞలను పాటించకపోతే ఆయన యందు మనకు విశ్వాసం లేనట్టే! ఆయనను మనం ఎరగనట్టే!! మనం ఆయనను ప్రేమించనట్టే!!

నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా? అని యోహాను భక్తుడు ప్రకటించుచున్నాడు. క్రియలు లేని విశ్వాసం మృతమైనది, క్రియలు లేని విశ్వాసము నిష్ఫలమైనదని అపోస్తలుడు తెలియజేయుచున్నాడు. కాబట్టి ప్రియసహోదరులారా! "యషువ మెస్సీయ" లోకరక్షకుడు అని నమ్మితే సరిపోదు. ఆయన పాటించమన్న ఆజ్ఞలు కూడా పాటించాలి. అలా ఆజ్ఞలు పాటించకపోతే మనం దయ్యాలతో సమానమైపోతాము. ఎందుకంటే దయ్యాలు కూడా కేవలం యషువ మెస్సీయను లోక రక్షకుడని నమ్మి వణుకుతున్నాయి. ప్రస్తుత ప్రపంచమంతా దయ్యపు ఆత్మతో నిండిపోయింది. ఎంత ఘోరపాపినైనా ఆయన క్షమిస్తాడు. కాబట్టి ఎన్ని తప్పులు చేసినా జస్ట్ ఒక్క ప్రార్థనతో పాపం అంతా ఎగిరిపోతుంది అనే గ్రుడ్డి నమ్మకంలో విశ్వాసులు ఉన్నారు. ఎటువంటి కట్టుబాట్లు లేవు అంతా విశాలం అనుకుంటున్నారు. ఈ విశాలమైన మార్గం వీరిని తిన్నగా నాశనానికి నడిపిస్తున్నదని తెలుసుకోలేకపోతున్నారు. పరమతండ్రియైన యావె మనముందు రెండు మార్గాలు ఉంచాడు. అవి జీవం, మరణం. ఎలోహీం అయిన యావె యందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞలను, కట్టడలను శ్రద్ధగా పాటించినట్లయితే మనం ఆయన సన్నిధిని నిత్యం జీవిస్తాము. అబ్రహాము, నోవహు, యోబు, దావీదు, దానియేలు మొదలగు భక్తులతో కూడి యుగయుగములు ఆయనను స్తుతించుచూ ఉంటాము. అచట ఆకలి దప్పులు ఉండవు, చీకటి ఉండదు, కన్నీరుండదు. నీతిసూర్యుడైన యావె వెలుగు అక్కడ ఉండును.

ఎలోహీం యందు విశ్వాసముంచుచున్నాము అని చెప్పుకొనుచు ఆయన ఆజ్ఞలను ఏ మాత్రము లక్ష్యపెట్టనివారందరూ అగ్నిగంధకములు గల గుండములో పడవేయబడతారు. అక్కడ వీరు సాతాను, వాడి దూతలతో కలిసి రాత్రింబగళ్ళు బాధింపబడతారు. అంతా చీకటి బాధ భరించలేక పండ్లు కొరుకుచూ ఉంటారు. ఇందులో ఏది కావాలో మీరే తేల్చుకోండి. **"ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియ చొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద నున్నది."** రక్షకుడైన యషువ కృప పరిశుద్ధులకు తోడైయుండును గాక. ఆమేన్!

# అలాగైతే ఎవడు రక్షణ పొందగలడు?

మీ ఆత్మీయ సహోదరి దివ్య

సర్వశక్తుని యందు నిలిచియున్న ఆత్మీయులకు శుభములు. ఆయన వాక్యము ద్వారా మిమ్మునందరిని పరోక్షముగా కలుసుకొనుటకు అవకాశమిచ్చిన సర్వాధికారిని స్తుతించుచున్నాను. ఎడబాయని ఆయన కృపలో మిమ్మును భద్రపరచవలెనని ఆకాంక్షించుచున్నాను. నా గత వ్యాసములో సృష్టికర్త త్రాసులో తూగక, తేలికైపోవువారి నిమిత్తము ఆయన వాక్యము ఏమి చెప్పుచున్నదో తెలుసుకొనియున్నాము. వెలుపల ఉంచబడిన ఆరు గుంపులను గూర్చి వాక్యమును పరిశీలించియున్నాము.

కాగా వెలుపల ఉంచబడువారి విషయములో నిత్యుడగు పరమతండ్రి నిర్ణయమును, సంకల్పమును గూర్చి సర్వాధికారియగు మెస్సీయ, శిష్యులతో ఇలాగు చెప్పియున్నాడు –

**"వెలుపలనుండువారు ఒకవేళ సర్వశక్తునివైపు తిరిగి పాపక్షమాపణ పొందుదురని, వారు చూచుటకైతే చూచియు కనుగొనకను, వినుటకైతే వినియు గ్రహింవకయు నుండుటకును అన్నియు ఉపమానరీతిగా వారికి బోధింపబడుచున్నవని వారితో చెప్పెను"**.......................................(మార్కు 4:12)

ఇందు నిమిత్తమై జీవమునకు పోవు ద్వారమును ఇరుకును, సంకూచితముగాను సర్వశక్తుడు ఉండ నిర్ణయించియున్నాడు. మరియు నాశనమునకు పోవు ద్వారమును వెడల్పుగాను, విశాలముగాను ఉంచియున్నందున దానియందు అనేకులు ప్రవేశించుచున్నారు. ఇరుకు ద్వారమున ప్రవేశించమని మెస్సీయ హెచ్చరించియున్నాడు–

**"ఇరుకు ద్వారమున ప్రవేశించుడి, నాశనమునకు పోవు ద్వారమును వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది. దాని కనుగొనువారు కొందరే."**......................................(మత్తయి 7:13,14)

ఈ సంగతిని గ్రహించిన మెస్సీయ శిష్యులు, ఆయనతో ఇలాగున తమ సందేహము వెల్లబుచ్చిరి–

**"శిష్యులు ఈమాట విని మిక్కిలి ఆశ్చర్యపడి–అలాగైతే ఎవడు రక్షణ పొందగలడని అడుగగా, యషువ వారిని చూచి–ఇది మనుష్యులకు అసాధ్యమేగాని సర్వశక్తునికి సమస్తమును సాధ్యమని చెప్పెను."** (మత్తయి 19:25)

ఏలయనగా–**"యావె తన భక్తులను తనకు ఏర్పరచుకొనుచున్నాడని తెలుసుకొనుడి"**......... (కీర్తన 4:3)

మరియు అపోస్తలుడైన సౌలు ఇలాగు చెప్పుచున్నాడు–**"సర్వశక్తుని చేత ఏర్పరచబడిన వారిమీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు సర్వశక్తుడే"**.............................. (రోమా 8:33)

ఇందునిమిత్తము కీర్తనాకారుడైన దావీదు ఇలాగు పేర్కొనెను–**"తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు, తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు. యావె చేత నిర్దోషి అని యెంచబడినవాడు ఆత్మలో కపటములేనివాడు ధన్యుడు"**.............................. (కీర్తన 32:1,2)

మరియొక చోట ఇలాగు వ్రాయబడెను– **"యావె, నీ గుడారములో అతిథిగా ఉండదగినవాడెవడు? నీ పరిశుద్ధ పర్వతముమీద నివసింపదగినవాడెవడు? యదార్థమైన ప్రవర్తన గలిగి నీతిననుసరించుచు హృదయపూర్వకముగా నిజము వలుకువాడే"**.............................. (కీర్తన 15:1,2)

ఇంకొక చోట ఇలాగు వ్రాయబడెను– **"ఆయన పరిశుద్ధ స్థలములో నిలువదగినవాడెవడు? వ్యర్థమైనదానియందు మనస్సు పెట్టకయు, కపటముగా ప్రమాణము చేయకయు, నిర్దోషమైన చేతులును శుద్ధమైన హృదయమును కలిగియుండువాడే."**..............................(కీర్తన 24:3,4)

ఏలయనగా, **"న్యాయమునుబట్టి ఆయన తీర్పు తీర్చును"**..............................(కీర్తన 7:11)

మరియు, **"ఆయన న్యాయము విధించువాడు"**..............................(కీర్తన 7:17)

అలాగైతే ఆయన కేవలము నీతిమంతులను మాత్రమే ఏర్పాటుచేసుకొనెనా? పాపము చేసినవారిని తృణీకరించెనా? మంచివారిని కరుణించి, చెడ్డవారినిబట్టి ఆయన వ్యసనపడెనా? ఇందువిషయమై ఆయన పక్షపాతము చూపియున్నాడా? దుర్మార్గులను ద్వేషించియున్నాడా? వీటన్నిటికి ఆయన వాక్యము ఇలాగు సమాధానమిచ్చుచున్నది–

**"ఏ శరీరము సర్వశక్తుని యెదుట అతిశయింపకుండునట్లు, జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములోనుండు వెట్టివారిని సర్వశక్తుడు ఏర్పరచుకొనియున్నాడు. బలవంతులైన వారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైనవారిని సర్వశక్తుడు ఏర్పరచుకొనియున్నాడు. ఎన్నికైన వారిని వ్యర్థము చేయుటకు లోకములో నీచులైనవారిని, తృణీకరింపబడినవారిని, ఎన్నికలేనివారిని సర్వశక్తుడు ఏర్పరచుకొనియున్నాడు."** (1కొరింథీ 1:27–29) అని అపోస్తలుడైన సౌలు చెప్పుచున్నాడు. మరియు– **"సర్వశక్తునికి పక్షపాతము లేదు"** (రోమా 2:11) కావున **"ఆయన చెడ్డవారి మీదను, మంచివారి మీదను, తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతుల మీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు."**..............................(మత్తయి 5:45)

ఇదిమాత్రమే గాక పరలోకమందున్న తండ్రి దుర్మార్గులను గూర్చి ప్రవక్తయగు యెహెజ్కేలుతో ఇలాగు సెలవిచ్చెను–

**"కాగా వారితో ఇట్లనుము–నా జీవముతోడు, దుర్మార్గుడు మరణము నొందుట వలన నాకు సంతోషములేదు. దుర్మార్గుడు తన దుర్మార్గత నుండి మరలి బ్రదుకుట వలన నాకు సంతోషము కలుగును."**(యెహెజ్కేలు 33:11)

మరియు **"సర్వశక్తుడు అన్యాయము చేయుట అసంభవము. సర్వశక్తుడు దుష్కార్యము చేయుట అసంభవము. నరుల క్రియలకు తగినట్టుగా ఫలము ఆయన వారికిచ్చును. అందరికి వారి వారి మార్గములను బట్టి వారికి ఫలమిచ్చును. సర్వశక్తుడు ఏ మాత్రమును దుష్కార్యము చేయడు. సర్వశక్తుడు న్యాయము తప్పడు."** (యోబు 34:10–12) కావున ఒకడు తాను చూపు ప్రవర్తననుబట్టి సర్వశక్తుడు వానియందు ప్రవర్తించునని కీర్తనలో దావీదు ప్రస్తావించెను–

**"దయగలవారి యెడల నీవు దయచూపించుదువు, యథార్థవంతుల యెడల నీవు సద్భావము చూపుదువు. మూర్ఖుల యెడల నీవు వికటముగా నుందువు. శ్రమపడువారిని నీవు రక్షించెదవు. గర్విష్ఠులకు విరోధివై వారిని అణచివేసెదవు."**.............................. (కీర్తన 18:25–27)

మరియు సర్వశక్తుని గూర్చి ప్రవక్తయగు యిర్మీయా ఇలాగు సాక్ష్యమిచ్చుచున్నాడు–

**"నీతినిబట్టి తీర్పు తీర్చుచూ జ్ఞానేంద్రియములను, హృదయమును శోధించువాడు సైన్యములకధిపతియగు యావేయే."**..............................(యిర్మీయా 11:20)

ఇందు నిమిత్తము సర్వశక్తుడు నీతిమంతులను మాత్రమే ఏర్పాటుచేసుకొనలేదని, పాపులను తృణీకరించలేదని, ఎవని విషయమందును పక్షపాతము చూపలేదని, దుర్మార్గులను ద్వేషించలేదని స్పష్టమగుచున్నది కదా. ఆయన వాక్యము ప్రతివానికిని ఇలాగు హెచ్చరిక చేయుచున్నది.

**"పాపము నీ చేతిలోనుండుట చూచి నీవు దాని విడిచినయెడల, నీ గుడారములలో నుండి దుర్మార్గతను నీవు కొట్టివేసిన యెడల, నిశ్చయముగా నిర్దోషివై నీవు సంతోషించెదవు. నిర్భయుడవై నీవు స్థిరపడియుందువు."** (యోబు 11:14,15) మరియు–**"నీవు పవిత్రుడవై యదార్థవంతుడవైన యెడల నిశ్చయముగా ఆయన నీయందు శ్రద్ధ నిలిపి, నీ నీతికి తగినట్టుగా నీ నివాసస్థలమును వర్ధిల్లజేయును."**.............................. (యోబు 8:6)

కావున దీని విషయమై అపోస్తలుడైన సౌలు ఇలాగు చెప్పుచున్నాడు– **"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న సర్వశక్తుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి."**.............................. (రోమా 12:2)

మరియు సర్వాధికారియగు మెస్సీయ ఇలాగు హెచ్చరించుచున్నాడు–

**"మీరు మార్పునొంది బిడ్డలవంటివారైతేనే గాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."**..............................(మత్తయి 18:3)

మరింత స్పష్టముగా చెప్పాలంటే మారుమనస్సును ఆహ్వానించేవారు నశించిపోవుట సర్వశక్తుని చిత్తము కాదని, సర్వాధికారియగు యషువ చెప్పియున్నాడు– **"ఆలాగుననే ఈ చిన్నవారిలో ఒకడైనను నశించుట పరలోకమందున్న మీ తండ్రి చిత్తము కాదు."**(మత్తయి 18:14). మరియు ప్రేమగల సర్వశక్తుడు, ఒకడు తాను పోవలసిన మార్గమును ఆయన నిర్దేశించక, ప్రతివానికి తాను నడువవలసిన త్రోవను ఎన్నుకొనుటకు స్వేచ్ఛనిచ్చెను–

**"ఈ ప్రజలతో నీవిట్లనుము–యావె సెలవిచ్చునదేమనగా–జీవమార్గమును, మరణమార్గమును నేను మీ యెదుట పెట్టుచున్నాను."**..............................(యిర్మీయా 21:8)

అని ప్రవక్తయగు యిర్మీయాకు సెలవిచ్చెను. ఏలయనగా యావె కటాక్షమును, జాలియును, బహుశాంతమును, అత్యంత కృపగల సర్వశక్తుడైయున్నాడని ప్రవక్తయగు యోనా సాక్ష్యమిచ్చెను కాదా? (యోనా 4:2) అయినప్పటికీ, వెలుపల ఉంచబడినవారి విషయములో ఆయన కఠినమైన నిర్ణయమును తీసుకొనుటకు గల కారణమేమిటి? వారు మేకలుగా, గురుగులుగా, అక్రమము చేయువారిగా తీర్చబడుటకు కారణమేమిటి? కటాక్షించు సర్వశక్తుడు వీరిని ఎందుచేత కరుణింపక తృణీకరించెను? ఈ ప్రశ్నలన్నిటికి ఆయన వాక్యము సమాధానమిచ్చుచున్నది.

**"యావె, యదార్థతమీదనే గదా నీవు దృష్టియుంచుచున్నావు? నీవు వారిని కొట్టితివి గాని వారికి దుఃఖము కలుగలేదు. వారిని క్షీణింపజేసియున్నావు గాని వారు శిక్షకు లోబడనొల్లకున్నారు. రాతికంటె తమ ముఖములను కఠినముగా చేసికొనియున్నారు, మళ్ళుటకు సమ్మతింపరు."**..............................(యిర్మీయా 5:3)

అని ప్రవక్తయగు యిర్మీయా వీరి విషయమై సాక్ష్యమిచ్చుచున్నాడు. మరియొక చోట ఇలాగు చెప్పబడెను. **"ఏలయనగా వారు ఆయనను అనుసరించుట మానిరి. ఆయన ఆజ్ఞలలో దేనినైనను లక్ష్యపెట్టకపోయిరి."**...... (యోబు 34:27)

మరియు అపోస్తలుడైన సౌలు ఇలాగు చెప్పుచున్నాడు– **"మరియు వారు తమ మనస్సులో సర్వశక్తునికి చోటియ్యనొల్లకపోయిరి గనుక చేయరాని కార్యములు చేయుటకు సర్వశక్తుడు భ్రష్టమనస్సుకు వారినప్పగించెను."**.. (రోమా 1:28)

మరియు– **"నీ కాఠిన్యమును, మార్పుపొందని నీ హృదయమును అనుసరించి, ఉగ్రత దినమందు, అనగా సర్వశక్తుని న్యాయమైన తీర్పు బయలుపరచబడు దినమందు నీకు నీవే ఉగ్రతను సమకూర్చుకొనుచున్నావు"** (రోమా 2:5) అని అపోస్తలుడైన సౌలు హెచ్చరించెను.

ఇందు చేతనే వెలుపల ఉంచబడువారు ఆయనవైపు తిరుగుటకు సర్వశక్తునికి ఇష్టము లేదు. కావున మనము వీరిని పోలి నడుచుకుంటే వీరికి నిర్ణయించబడిన శిక్షలో మనకును భాగము కలుగును. ఆయన రాజ్యములో ఉండుటకు అత్యంత ఆసక్తిగలవారమై సర్వశక్తుని జీవముగల వాక్యమును ఆధారము చేసికొందుము.

**"కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము సర్వాధికారియందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, సర్వాధికారి కార్యాభివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి."** (1కొరింథీ 15:58) అని అపోస్తలుడైన సౌలు చెప్పుచున్నాడు, మరియు ఇలాగు హెచ్చరించుచున్నాడు.

**"నీతి ప్రవర్తన గలవారై మేల్కొని, పాపము చేయకుడి"**.............................. (1కొరింథీ 15:34)

**"మెలకువగా ఉండుడి, విశ్వాసమందు నిలకడగా ఉండుడి, పౌరుషము గలవారై యుండుడి, బలవంతులై యుండుడి."**.............................. (1కొరింథీ 16:13)

మరియు–

**"సత్క్రియలు ఓపికగా చేయుచు, మహిమను, ఘనతను, అక్షయతను వెదకువారికి నిత్యజీవమునిచ్చును."** (రోమా 2:7) ఏలయనగా– **"వారి ప్రవర్తనలను బట్టియు వారి క్రియాఫలమునుబట్టియు అందరికి ప్రతిఫలమిచ్చుటకై నరపుత్రులు మార్గములన్నిటిని నీవు కన్నులార చూచుచున్నావు."**..............................(యిర్మీయా 32:19)

అని ప్రవక్తయగు యిర్మీయా పలికెను. నిశ్చయముగా సర్వశక్తుడు ప్రతివానిని చూచుచున్నాడు కాదా?

కాగా కొందరు తమ క్రియలను విచారించుకొనక, తమ దృష్టికి తమ్మును నీతిమంతులుగా, ఎన్నిక చేయబడినవారుగా, ఏర్పాటు చేయబడినవారుగా ఎంచుకొని భ్రమపడుచున్నారు. బిడ్డలవంటివారై మారుమనస్సు పొందక తమ కొరకు పరలోకమందు స్వాస్థ్యము కలదని నమ్మి, తమ్మును తామే మోసపరచుకొని, అనేకులను మోసపరచుచున్నారు. ఏది ఏమైనను ఆయన నియమించిన దినము వచ్చినప్పుడు ఎవరు ఏమిటో బయలుపరచబడునని సర్వశక్తుని వాక్యము చెప్పుచున్నది. నీతిని అనుసరించువారు తనవారిగా, అనుసరించని వారు ఆయనను సేవించనివారుగా గుర్తింపబడుదురని సర్వశక్తుడు సెలవిచ్చుచున్నాడు.

**"నేను నియమింపబోవు దినము రాగా వారు నా వారై నా స్వకీయ సంపాద్యమై యుందురు. తండ్రి తన్ను సేవించు కుమారుని కనికరించినట్టు నేను వారిని కనికరింతునని సైన్యములకు అధిపతియగు యావె సెలవిచ్చుచున్నాడు. అప్పుడు నీతిగలవారెవరో, దుర్మార్గులెవరో సర్వశక్తుని సేవించువారెవరో ఆయనను సేవించనివారెవరో మీరు తిరిగి కనుగొందురు."**.............................. (మలాకీ 3:17,18)

మరియొకచోట ఆయన ఇలాగు మాట్లాడుచున్నాడు–

**"అతిశయించువాడు దేనిని బట్టి అతిశయింపవలెననగా భూమిమీద కృప చూపుచు నీతిన్యాయములు జరిగించుచునున్న యావెను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసికొనుటను బట్టియే అతిశయింపవలెను. అట్టివాటిలో నేనానందించువాడనని యావె సెలవిచ్చుచున్నాడు."**.............................. (యిర్మీయా 9:24)

కావున దీనమైన మనస్సు కలిగినవారమై, పరలోకమందున్న తండ్రి దృష్టికి మనలను మనము తగ్గించుకొని, ఆయన మనలను కరుణించువరకు కనిపెట్టుకొందుము. ఏలయనగా– **"దాసుల కన్నులు తమ యజమానుని చేతితట్టును, దాసి కన్నులు తన యజమానురాలి చేతితట్టును చూచునట్లు మన తండ్రియైన యావె మనలను కరుణించువరకు మన కన్నులు ఆయన తట్టు చూచుచున్నవి."**..............................(కీర్తన 123:2)

అని కీర్తనాకారుడైన దావీదు చెప్పుచున్నాడు.

మరియు ప్రవక్తయగు జెఫన్యా ఇలాగు హెచ్చరించుచున్నాడు– **"మీరు వెదకి వినయముగలవారై నీతిని అనుసరించిన యెడల ఒకవేళ ఆయన ఉగ్రత దినమున మీరు దాచబడుదురు**.............................. (జెఫన్యా 2:3)

ఆయన తీర్పు ఎంత కచ్చితమైనదో ఈ క్రింది వాక్యము తెలియజేయుచున్నది కాదా?

**"నీతిమంతుడు నిజముగా బ్రతుకునని నేను చెప్పినందున అతడు తన నీతిని ఆధారము చేసికొని పాపము చేసిన యెడల అతని నీతి క్రియలన్నిటిలో ఏదియు జ్ఞాపకమునకు తేబడదు. తాను చేసిన పాపమునుబట్టి యతడు మరణము నొందును"**..............................(యెహెజ్కేలు 33:13)

కావున దీనివిషయమై అపోస్తలుడైన పేతురు ఇలాగు ప్రశ్నించుచున్నాడు– **"మరియు నీతిమంతుడే రక్షింపబడుట దుర్లభమైతే భక్తిహీనుడును, పాపియు ఎక్కడ నిలుతురు?"**.............................. (1పేతురు 4:18)

ఇందు నిమిత్తము అపోస్తలుడైన సౌలు ఇలాగు చెప్పుచున్నాడు–

**"కాగా పొందగోరువాని వలనైనను, ప్రయాసపడువాని వలననైనను కాదు గాని, కరుణించు సర్వశక్తుని వలననే అగును."**..............................(రోమా 9:16)

కావున సర్వశక్తుడు మనలను కరుణించువరకు, ఆయన నిమిత్తము నిందలైనను, శ్రమలైనను, శోధనలైనను, హింసలైనను, అవమానములనైనను, నష్టములైనను కడవరకు సహింపబద్ధులమైయున్నాము. ఏలయనగా సర్వాధికారియగు మెస్సీయ ఇలాగు సెలవిచ్చెను–

**"అంతము వరకు సహించువాడెవడో వాడే రక్షింపబడును."**..............................(మత్తయి 24:13)

## ప్రింటింగ్ స్పాన్సర్స్ కావలెను

ప్రియ పాఠకులకు షలోం. ఇదివరకు మనం ప్రింట్ చేసిన చిన్న కరపత్రములు చాలా చక్కగా ప్రజలలో పనిచేసినవి. వాటి ద్వారా అనేకమంది సత్యసంబంధులైన విశ్వాసులు, బోధకులు ఎంతో బలపడ్డారు, స్థిరపడ్డారు. గనుక వాటినన్నిటినీ మరలా మనం రీప్రింట్ చేయవలసి ఉంది. గనుక మీ వంతు సహకారం అందించి వాటి రీప్రింట్ కొరకు మీరు సహాయపడవలసినదిగా కోరుచున్నాము. పరమతండ్రియైన యావె (యషువ మెస్సీయ) అత్యధికరముగా దీవించి ఆశీర్వదించును గాక!

1. అబద్ధబోధకుల ఆదివారం ఆరాధన
2. అబద్ధబోధకుల గుడ్‌ఫ్రైడే–ఈస్టర్ సన్‌డే
3. అబద్ధబోధకుల లెంట్ దినములు
4. అబద్ధబోధకుల క్రిస్టమస్
5. అబద్ధబోధకుల ప్రభురాత్రి భోజన సంస్కారము
6. అబద్ధబోధకుల యేసునామము
7. అబద్ధబోధకుల మట్టలాదివారము
8. అబద్ధబోధకుల క్రొత్తసంవత్సరము జనవరి 1
9. అబద్ధబోధకుల వాచ్‌నైట్ సర్వీస్ డిశెంబర్ 31
10. అబద్ధబోధకుల పెండ్లికాని పరిచర్యలు
11. అబద్ధబోధకుల అపవిత్రనామములు
12. అబద్ధబోధకుల బాప్తీస్మములు
13. అబద్ధబోధకుల వాక్యంలో లేని దినములు
14. అబద్ధబోధకుల సంస్థలు–సంఘాలు
15. అబద్ధబోధకుల బైబిలు సొసైటీ–1
16. అబద్ధబోధకుల త్రిత్వం–ద్విత్వం 1,2
17. అబద్ధబోధకుల వితర్కవాదములు
18. అబద్ధబోధకుల గుణలక్షణములు
19. అబద్ధబోధకుల యహ్వావ/యః:వ: నామములు
20. అబద్ధబోధకుల పెంతెకోస్తు సీవాన్ 6
21. అబద్ధబోధకుల తెలుగు, ఇంగ్లిష్, గ్రీకు బైబిల్స్
22. అబద్ధబోధకుల లూనార్ షబ్బాత్
23. అబద్ధబోధకుల వాక్యంలో లేని పండుగలు
24. అంత్యకాలంలో అబద్ధబోధకులు ఎవరు?
25. అబద్ధబోధకుల ఆశ్రమాలు, నాయకత్వం
26. అబద్ధబోధకులైన స్త్రీలు
27. అబద్ధబోధకుల బైబిల్స్ మరియు తప్పుడు తర్జుమాలు
28. అబద్ధబోధకుల సున్నతి
29. అబద్ధబోధకుల కౌజుపిట్ట సంఘాలు
30. ఎవడీ జయశాలి ప్రకటన 6:2
31. సర్వజనులకు ఒక్కడే పరమాత్ముడు
32. బాప్తీస్మం అంటే ఏమిటి? ఏ నామంలో పొందాలి?
33. ఎవరీ రెవరెండ్లు?
34. ఆయన నిజమైన పేరేమో నీకు తెలియునా?
35. క్రైస్తవ సంస్థలు – మెస్సీయ సమాజము
36. అపోస్తలులు యూదులా లేక క్రైస్తవులా?
37. నిజమైన షబ్బాతీయుని నియమములు
38. మెస్సీయ సమాజములో నిజమైన సేవకులు
39. యేసునామము వారి మోసం
40. గల్ఫ్ దేశములో క్రైస్తవుల స్థితి
41. మెస్సీయ నిజమరణపునరుత్థాన దినములు అబీబ్ 14–17
42. యషువ మెస్సీయ జన్మదినము ఎతానీమ్ 15
43. మీసములు–గడ్డములు తీసివేయుట బోధకులకు తగునా?
44. ఆది అపోస్తలులకు యేసు క్రీస్తు నామము తెలుసా?
45. బైబిలు పండుగలు
46. ఆది అపోస్తలుల సమాజము మీకు తెలుసా?
47. యేసునామము బాప్తీస్మము వాక్యానుసారమేనా?
48. తెలుగు బైబిలు చరిత్ర
49. మీరు పొందిన బాప్తీస్మం వాక్యానుసారమేనా?
50. మీరు క్రైస్తవులా? అయితే ఇది మీకోసమే
51. ఆది అపోస్తలులు–నకిలీ అపోస్తలులు
52. ప్రభుదినము ఆదివారమా? లేక శనివారమా?
53. యషువ మెస్సీయ నామములో అబద్ధబోధకులు
54. యావె సేవకులు–సాతాను సేవకులు

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved